


www.tharanam.net

# తరణం
# THARANAM

POSTAL REG-NUMBER CDP/035/2023-2025
RNI NO APTEL/2016/69526

**తరణం శుభమస్తు**

**మంగళవారం** ఏప్రిల్ 16,2024

శ్రీ క్రోధి నామ సంవత్సరంఉత్తరాయణం - వసంత ఋతువుచైత్ర మాసం - శుక్ల పక్షంతిథి:అష్టమి సా4.24 వరకువారం:మంగళవారం(భౌమ్యవాసరే) నక్షత్రం:పునర్వసు ఉ6.10 వరకుయోగం:ధృతి రా1.54 వరకుకరణం:బవ సా4.24 వరకు తదుపరి బాలువ తె4.55 వరకువర్జ్యం:మ2.40 - 4.22దుర్ముహూర్తము:ఉ8.16 - 9.06మరల రా10.49 - 11.36అమృతకాలం:రా12.53 - 2.35రాహుకాలం:మ3.00 - 4.30యమగండ/కేతుకాలం:ఉ 9.00 - 10.30సర్వేజనా సుఖినో భవంతు -శుభమస్తు

వి మల్లికార్జున స్వామి

సంపుటి : 08 సంచిక : 192 వైఎస్ఆర్/కడప మంగళవారం,16 ఏప్రిల్ 2024 ఎడిటర్.. నీలం ఆంజనేయ రెడ్డి పేజీలు :08 వెల: రూ. 4.00

Vol : 08 Issue : 192 YSR/KADAPA Tuesday, 16 April 2024 Editor. Neelam .Anjaneya Reddy Pages:08 Rs. 4.00

# నౌక స్వాధీనం ఘటన.. ఆ 17 మంది భారతీయ సిబ్బందికి ఇరాన్ ఊరట

ఇంటర్నెట్ డెస్క్: ఏప్రిల్ 15 (తరణం బ్యూరో)ఇజ్రాయెల్ తో ఉద్రిక్తతల వేళ భారత్‌కు వచ్చే ఓ నౌక ను ఇరాన్ స్వాధీనం చేసుకోవడం తీవ్ర కలకలం రేపిన విషయం తెలిసిందే.

అందులోని భారతీయ సిబ్బంది కి టెహ్రాన్ కాస్త ఊరటనిచ్చింది. మన దేశ అధికారులు వారిని కలిసేందుకు అనుమతినిచ్చింది. ఈ విషయాన్ని ఇరాన్ విదేశాంగ మంత్రిత్వ శాఖ సోమవారం వెల్లడించింది.గత శనివారం హర్మూజ్ జలసంధి సమీపంలో ఇజ్రాయెలీ కుబేరుడికి చెందిన వాణిజ్య నౌక ఎంఎస్‌సీ ఏరిస్‌ను ఇరాన్‌కు చెందిన ఐఆర్‌జీసీ దళం హెలికాప్టర్లతో వెంబడించి అధీనంలోకి తీసుకొంది. నౌకలో మొత్తం 25 మంది సిబ్బంది ఉండగా.. వారిలో 17 మంది భారతీయులే. ఈ క్రమంలోనే వారిని రక్షించేందుకు మన విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ ఆదివారం ఇరాన్ విదేశాంగశాఖ మంత్రి హొస్సేన్ అమీర్ అబ్దుల్లాహియాన్‌తో మాట్లాడారు. నౌకలోని భారతీయులను విడుదల చేయాలని కోరారు. పశ్చిమాసియాలో ఘర్షణలను నివారించాలని, దౌత్య మార్గాల్లో పరిష్కారం కనుగొనాలని ఆయన సూచించారు.ఇరాన్‌పై ప్రతిదాడికి సహకరించబోం.. ఇజ్రాయెల్‌కు తేల్చి చెప్పిన అమెరికా!ఈ పరిణామాల వేళ ఇరాన్ విదేశాంగ మంత్రిత్వ శాఖ సోమవారం దీనిపై ఓ ప్రకటన జారీ చేసింది. "స్వాధీనం చేసుకున్న నౌక వివరాలను తెలుసుకుంటున్నాం. త్వరలోనే అందులోని భారతీయ సిబ్బందిని న్యూదిల్లీ ప్రతినిధులు కలిసేందుకు ఏర్పాట్లు చేస్తాం" అని వెల్లడించింది. ప్రస్తుతం ఆ నౌక ఇరాన్ ప్రాదేశిక జలాల్లో ఉంది.సిరియాలోని తమ రాయబార కార్యాలయంపై ఇటీవల జరిగిన గగనతల దాడి ఇజ్రాయెల్ పనిగా



భావించిన ఇరాన్ ప్రతీకార చర్యకు దిగిన సంగతి తెలిసిందే. ఆ దేశంపై డ్రోన్లు, క్షిపణులతో విరుచుకుపడింది. దీంతో పశ్చిమాసియా ఉద్రిక్తతలు మరోసారి భగ్గుమన్నాయి. తాజా దాడుల్లో ఇజ్రాయెల్‌కు పెద్దగా నష్టమేమీ సంభవించలేదు. ఇరాన్ ప్రయోగించిన వాటిలో 99శాతం డ్రోన్లు, క్షిపణులను అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్ దళాల సాయంతో నేలకూల్చింది. ప్రతీకార జ్వాలతో రగిలిపోతున్న ఇజ్రాయెల్ ఎదురుదాడులకు దిగితే ప్రాంతీయంగా పరిస్థితులు మరింత తీవ్రంగా మారే ప్రమాదముంది.

# ఇరాన్‌పై ప్రతిదాడికి సహకరించబోం..

## ఇజ్రాయెల్‌కు తేల్చి చెప్పిన అమెరికా

వాషింగ్టన్: ఏప్రిల్ 15 (తరణం బ్యూరో)ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య ఉద్రిక్తతలతో పశ్చిమాసియాలో యుద్ధ వాతావరణం నెలకొంది. ఇరుదేశాల మధ్య దాడులు, ప్రతిదాడులతో ఆ ప్రాంతం అట్టుడికింది.ఇరాన్ డ్రోన్, క్షిపణి దాడులను ఇజ్రాయెల్ (విజయవంతంగా తిప్పికొట్టగలిగింది. అయితే, ఇజ్రాయెల్ ఎక్కడ ప్రతిదాడికి పాల్పడుతోందోననే ఆందోళన వ్యక్తమవుతోంది. ఐరాస, జీ7, భారత్ సహా ప్రపంచ దేశాలు ఇరుపక్షాలను సంయమనం పాటించాలని కోరాయి. ఈ తరుణంలో అమెరికా (%ఖుూా%) నుంచి కీలక వ్యాఖ్యలు వెలువడ్డాయి. మరింత ఉద్రిక్తతను నివారించడంలో భాగంగా.. ప్రతిదాడులు చేయొద్దని ఇజ్రాయెల్‌కు (%×ంత్థువశ్రీ%) సూచించింది.ఇరాన్ డ్రోన్లు, క్షిపణులను విజయవంతంగా తిప్పికొట్టిన తర్వాత ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహుతో (%దీవఅయిుఎఅఅ చీమ్ఖుఅఘుప్ట్రబ%) అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ ఫోన్లో మాట్లాడినట్లు అధికారిక వర్గాలు వెల్లడించాయి. 'ఎట్టిపరిస్థితుల్లోనూ ఇరాన్‌పై దాడికి దిగొద్దు. కాదని.. అలా చేస్తే అమెరికా నుంచి ఎలాంటి సహకారం ఉండబోదు. మెజారిటీ డ్రోన్లు, క్షిపణులను కూల్చడమే ఇజ్రాయెల్‌కు అతిపెద్ద విజయం. టెల్ అవీవ్‌కు పెద్దగా నష్టం జరగలేదు. ప్రతిదాడులకు దిగడం అనవసరం" అని బైడెన్ తన అభిప్రాయాన్ని నెతన్యాహుతో చెప్పినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. మరోసారి దాడి వల్ల పశ్చిమాసియాలో పరిస్థితులు చేదాటిపోయే ప్రమాదం ఉందని అమెరికా ) ఆందోళన



చెందుతున్నట్లు తెలుస్తోంది.80కి పైగా యూఏవీలను కూల్చాం..ఇజ్రాయెల్‌పైకి ఇరాన్ ) సంధించిన దాదాపు 80కి పైగా మానవ రహిత విమానాలు ఆరు బాలిస్టిక్ క్షిపణులను కూల్చినట్లు అమెరికా రక్షణ విభాగం పెంటగాన్ ఆదివారం వెల్లడించింది. ఒక క్షిపణిని లాంచర్‌పై ఉండగానే ధ్వంసం చేసినట్లు తెలిపింది. ఏడు యూఏవీలను ) ప్రయోగించడానికి ముందే హూతీల అధీనంలో ఉన్న యెమెన్ భూభాగంపై అడ్డుకున్నట్లు తెలిపింది.

# జాడలేని రైతు మద్దతు

**- ఊసేలేని నిరుద్యోగ యువత ఆకాంక్షలు-**
**జమిలి ఎన్నికలు అమలు చేస్తా**
**సంకల్ప్ పత్ర్ పేర 14 అంశాలతో బీజేపీ మ్యానిఫెస్టో**
**- విడుదల చేసిన ప్రధాని మోడీ, అమిత్ షా,**
**నడ్డా, రాజ్ నాథ్ సింగ్, నిర్మలా సీతారామన్**

న్యూఢిల్లీ బ్యూరో ఏప్రిల్ 15 (తరణం బ్యూరో)రైతులకు బీజేపీ గతంలో వాగ్దానం చేసిన కనీస మద్దతు ధర (ఎంఎస్పీ)ను మ్యానిఫెస్టో నుంచి తొలగించింది. అలాగే నిరుద్యోగ యువత ఆకాంక్షలను సైతం మ్యానిఫెస్టోలో పొందుపరచలేదు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో 'సంకల్ప్ పత్ర్' పేరుతో 14 అంశాలతో కూడిన మ్యానిఫెస్టోను ఆదివారం నాడిక్కడ బీజేపీ ప్రధాన కార్యాలయంలో కేంద్ర మంత్రులు రాజ్నాథ్ సింగ్, అమిత్ షా, నిర్మలా సీతారామన్, ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు నడ్డాతో కలిసి ప్రధాని మోడీ విడుదల చేశారు. ఈ సందర్భంగా ప్రధాని మాట్లాడుతూ బీజేపీ ఆలోచన ఎప్పుడూ దేశాభివృద్ధి కోసమేనని అన్నారు.బీజేపీ పాలనలో అభివృద్ధి, సంస్కృతి రెండింటికీ ప్రాధాన్యం ఇచ్చామని వెల్లడించారు. మానవ కల్యాణం, ప్రపంచ హితం కోసం ఎప్పుడూ ముందుంటామన్నారు. దేశాభివృద్ధికి అవినీతి ఆటంకంగా మారిందన్నారు. నాలుగు స్తంభాలతో 'సంకల్ప్ పత్ర'కు పునాదులు వేశామని తెలిపారు. యువశక్తి, నారీశక్తి, గరీబ్, కిసాన్ను దృష్టిలో ఉంచుకుని దీనిని తయారు చేశామని వెల్లడించారు. దేశ యువత ఆకాంక్షలను తమ సంకల్ప్ పత్ర్ ప్రతిబింబిస్తున్నదని ఆశాభావం వ్యక్తం చేశారు.మ్యానిఫెస్టోలో ప్రధాన అంశాలువన్ నేషన్ వన్ ఎలక్షన్, మహిళా రిజర్వేషన్ బిల్లు అమలు చేస్తామని పేర్కొంది. పెట్రోల్ ధరలు తగ్గిస్తామని, పెట్రోలు వినియోగాన్ని అవకాశం ఉన్నంత మేరకు తగ్గిస్తామంది. 2036లో ఒలింపిక్స్ దేశంలో నిర్వహించేందుకు ప్రయత్నం చేస్తామంది. ఉచిత రేషన్ను వచ్చే ఐదేండ్లు కూడా అందిస్తామంది. 70 ఏండ్లు పైబడిన వృద్ధులను ఆయుష్మాన్ భారత్లో చేరుస్తామని తెలిపింది. రూ.5 లక్షల ఉచిత వైద్యం అందిస్తామని, పేదలకు మూడు కోట్ల ఇండ్లు కట్టించి ఇస్తామని, వికలాంగుల ప్రత్యేక అవసరాలకనుగుణంగా ఇండ్ల నిర్మాణం చేపడతామని, సీనియర్ సిటిజన్లతో పాటు ట్రాన్స్జెండర్లకూ ఆయుష్మాన్ భారత్ పథకాన్ని వర్తింపజేస్తామని,




భవిష్యత్తులో పైపులైన్ ద్వారా ఇంటింటికీ గ్యాస్ అందిస్తామంది. సూర్య ఘర్ పథకం ద్వారా లబ్ధిదారులు తమ ఇంట్లో తయారైన కరెంటును అమ్ముకోవచ్చని, ముద్ర పథకం కింద ఇచ్చే రుణాన్ని రూ.20 లక్షలు చేస్తామని, చిరు వ్యాపారులకు వడ్డీల బాధ తొలగిస్తామని పేర్కొన్నారు.వచ్చే ఐదేండ్లలో 3 కోట్ల మంది మహిళలను లక్షాధికారులను చేస్తాం. పెద్ద సంఖ్యలో డెయిరీ సహకార సంఘాల సంఖ్య పెంపు, కూరగాయల సాగు, వాటి నిల్వ కోసం కొత్త క్లస్టర్లు, మహిళా పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహం, వ్యవసాయ రంగంలో డ్రోన్ల వినియోగం, భారత్ను గ్లోబల్ న్యూట్రిషన్ హబ్గా మారుస్తామని ప్రకటించారు. 'శ్రీ అన్న రకం పండించడం ద్వారా రైతులకు ఎంతో మేలు కలుగుతుంది. సముద్ర నాచు, ముత్యాల సాగు దిశగా మత్స్యకారులను ప్రోత్సహిస్తాం. భారత్ను ఫుడ్ ప్రాసెసింగ్ హబ్గా మారుస్తాం. ఫుడ్ ప్రాసెసింగ్ వల్ల గ్రామాల ఆదాయం పెరుగుతుంది. నానో యూరియా వినియోగం మరింత పెంచుతాం' అని అన్నారు.'భారత్ను ప్రపంచ పర్యాటక కేంద్రంగా మారుస్తాం. ఏజెన్సీల్లో పర్యాటకం ప్రోత్సహించి గిరిజనులకు మేలు చేస్తాం. 'సోషల్, డిజిటల్, ఫిజికల్ రంగాల్లో మౌలిక వసతులు పెంచుతాం. దేశంలో అనేక చోట్ల శాటిలైట్ పట్టణాలు నిర్మిస్తున్నాం. విమానయాన రంగాన్ని ప్రోత్సహించి లక్షల మందికి ఉపాధి కల్పిస్తున్నాం. త్వరలో వందే భారత్ స్లీపర్, వందే భారత్ మెట్రో రైళ్లు అందుబాటులోకి వస్తాయి. దేశం నలుమూలల బుల్లెట్ రైళ్లు తెస్తాం. దక్షిణ, ఉత్తర, తూర్పు వైపు కూడా బుల్లెట్ రైలు మార్గాలు వేస్తాం. భారత్ను గ్రీన్ ఎనర్జీ, ఫార్మా, ఎలక్ట్రానిక్, ఆటోమొబైల్, సెమీ కండక్టర్ హబ్గా మారుస్తాం' అని పేర్కొన్నారు.

# శ్రీలంక అధ్యక్షుడికి పట్టిన గతే.. జగన్‌కూ:

## పవన్ కల్యాణ్



తెనాలి: ఏప్రిల్ 15 (తరణం బ్యూరో)అధికార గర్వం ఉన్న వారిని ప్రజలు వెంటపడి తరుముతారని జనసేన అధినేత పవన్ కల్యాణ్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గుంటూరు జిల్లా తెనాలిలో నిర్వహించిన వారాహి యాత్రలో పవన్ ప్రసంగించారు.రైతుల పాస్‌పుస్తకాలు, సరిహద్దు రాళ్లపై కూడా జగన్ బొమ్మలు వేస్తున్నారని మండిపడ్డారు."ఒక ఆశయం కోసం వచ్చిన నాకు ఓటమి బాధ ఎలా ఉంటుందో మీకు తెలుసు. రెండు చోట్లా ఓడిపోయినా తట్టుకుని ముందుకెళ్తున్నా. ప్రజలు మోసం చేశారని నేనేమీ వెనక్కి తగ్గలేదు. రాష్ట్రం కోసం, ప్రజల కోసం మళ్లీ జనం మధ్యకు వచ్చా. వకీల్ సాబ్ చెప్పినట్టు నేను మీ కూలీని. అధికారం ఇస్తే సంతోషంగా పనిచేస్తా. ఒక కులాన్ని నమ్ముకుని రాజకీయాలు చేయట్లేదు. కూటమి ప్రభుత్వం రాగానే ఉద్యోగులకు 5వ తేదీలోపు జీతాలు ఇస్తాం. వ్యాపార వర్గాలకు అండగా ఉంటాం. ప్రతిభ ఉన్న వారిని ప్రోత్సహించే విధంగా పథకాలకు రూపకల్పన చేస్తాం. కేవలం కులగణనే కాదు.. ప్రతిభను గణించి మహిళలను ప్రోత్సహిస్తాం. ప్రతి మహిళ ఏదో ఒక నైపుణ్యం పెంచుకోవాలి. కౌలు రైతులకు చేస్తున్న సాయం చిరంజీవిని కదిలించింది..కౌలు రైతులకు జనసేన చేస్తున్న సాయం చూసి స్పందించిన అన్నయ్య చిరంజీవి రూ.5కోట్లు విరాళం ఇచ్చారు. సాయం చేయాలని రామ్‌చరణ్‌కు కూడా చెప్పారు. కౌలు రైతుల కోసం నేను చేసిన ప్రయత్నం ఆయన్ను కదిలించింది. ప్రజల కోసం బలంగా నిలబడ్డానని నన్ను ప్రశంసించారు. దోపిడీ దౌర్జన్యాలు ఇలాగే కొనసాగిస్తే శ్రీలంక అధ్యక్షుడికి పట్టే గతే జగన్‌కూ పడుతుంది. తాడేపల్లి ప్యాలెస్‌లోకి కూడా జనం చొచ్చుకెళ్లే రోజు దగ్గర్లోనే ఉంది. జగన్‌కు అధికార గర్వం తలకెక్కింది, అందరినీ తన బానిసలుగా భావిస్తున్నారు" అని పవన్ దుయ్యబట్టారు.

# రోజా ఇంట్లో నలుగురు మంత్రులు.. నగరిలో జబర్దస్త్ దోపిడీ:

## షర్మిల



పుత్తూరులో మాట్లాడుతున్న పీసీసీ అధ్యక్షురాలు షర్మిల, పక్కన నగరి కాంగ్రెస్ అభ్యర్థి రాకేష్‌రెడ్డితిరుపతి, పుత్తూరు, న్యూస్‌టుడే: ఏప్రిల్ 15 (తరణం బ్యూరో)'నగరి నియోజకవర్గ ఎమ్మెల్యే జబర్దస్త్ రోజా ఇంట్లో మొత్తం నలుగురు మంత్రులు ఉన్నారు.రోజా, ఆవిడ భర్త, ఇద్దరు అన్నలు కలిసి యథేచ్ఛగా ఇసుక మాఫియా, ప్రభుత్వ భూములు కబ్జాలు చేస్తున్నారు.. ఈసారి మంత్రి రోజా ఓడిపోతారు' అని పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల వ్యాఖ్యానించారు. ఆదివారం రాత్రి పుత్తూరు కాపు వీధిలో ఏపీ న్యాయ యాత్రలో ఆమె మాట్లాడారు. ప్రతిపక్షనేతగా ఉన్నప్పుడు జగనన్న ఈ జిల్లాకు ఇచ్చిన హామీలు మరిచిపోయారని, తన తండ్రి వైఎస్ గాలేరు పనులు 90శాతం పూర్తిచేస్తే, జగనన్న కనీసం పదిశాతం పనులు కూడా చేయలేదని దుయ్యబట్టారు.చేనేత కార్మికులకు 50 శాతం ఉచిత విద్యుత్తు ఇస్తామని, చక్కెర కర్మాగారాన్ని తెరిపిస్తామని గొప్పలు చెప్పి ఏ హామీని నెరవేర్చలేదని విమర్శించారు. 'ఎమ్మెల్యే రోజమ్మ ఏ ఒక్కరోజు కూడా నియోజకవర్గం కోసం పనిచేయలేదు.. కానీ నేడు మళ్లీ ఆవిడే అభ్యర్థిగా తిరుగుతూ ఓట్లు అడుగుతుంది. ఇసుక, మట్టి మాఫియా నుంచి దోచుకున్న డబ్బులే మీ అందరికీ పంచిపెడుతుంది. ఓటు ఎవరికి వేయాలో ప్రజలు ఆలోచించాలి' అని షర్మిల పిలుపునిచ్చారు.అక్రమ లేఔట్లు, ఇసుక మాఫియాల ద్వారా మంత్రి రోజా అరాచకాలకు అడ్డు లేకుండాపోయిందని, రూ.కోట్ల సంపాదనలో మునిగితేలుతూ నియోజకవర్గ అభివృద్ధి గాలికి వదిలేశారని కాంగ్రెస్ అభ్యర్థి రాకేష్‌రెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమంలో చిత్తూరు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు భాస్కర్, పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేణుగోపాల్‌రెడ్డి, నాయకులు కేశవులు, సీపీఐ నేత రామానాయుడు, సీపీఎం నాయకులు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

16.04_Thur-Tharanam 1-8.qxd 4/15/2024 7:12 PM Page 2



# అగ్ని మాపక వారాత్సోవాల లోని మొదట రోజు



లక్కిరెడ్డిపల్లి ఏప్రిల్ 15 తరణం విలేఖరి ప్రారంభోత్స్వవ సందర్బంగా లక్కిరెడ్డిపల్లి కేంద్రం నందు ముఖ్య అతిధిగా సబ్ ఇన్స్పెక్టర్ ఎం . విష్ణువర్ధన్ చేతుల మీదుగా ప్రారంభించబడినది మొదటగా చనిపోయిన వారి జ్ఞాపకార్థం వారి పేర్లను గుర్తు చేసుకొని వారికీ 2 నిమిషాలు మౌనం పాటించి తర్వాత అంబెడ్కర్ చిత్ర పటానికి పూల మాల వేసి వారి యొక్క సేవలను గుర్తు చేసు కొని తర్వాత అగ్ని మాపక పరికరాల పనితీరును ఎస్సై కి వివరించి వారితో కరపత్రాలని విడుదల చేయడము జరిగింది ఈ సందర్బంగా ఎస్సై మాట్లాడుతూ ఫైర్ సిబ్బంది సేవలు ఇటీవల కాలములో చాల ఉపయోగంగా ఉన్న వని వారు తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా విధులు నిర్వహింస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమమునందులక్కిరెడ్డిపల్లి%ూ×% అగ్ని మాపక సిబ్బంది మరియు స్థానిక ప్రజలు పాల్గొనడమైనది వచ్చిన ప్రజలకు ఫైర్ సర్వీస్ యొక్క ఆవశ్యకతను తెలియ చేసి వారికీ ఫైర్ జరిగితే ఎలా నివారించాలో తెలియ చేసి అగ్ని మాపక కేంద్రం బి సుదర్శన్ రెడ్డి ఇంచార్జ్ యొక్క ఫోన్ నెంబర్ 08567-234199 గురించి మరియా 101 గురించి తెలియచేయడమైనది

# అంబేద్కర్ గొప్ప సాంఘిక సంఘసంస్కర్త ఏపీ యు ఎస్




లక్కీరెడ్డిపల్లి: ఏప్రిల్ 15 తరణం విలేఖరి ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం లక్కిరెడ్డిపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి కార్యక్రమం వైభవంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా అధ్యక్షులు నరసింహులు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సమాజంలో ఉన్న అసమానతలు పోగొట్టడానికి నిన్న జాతి పొలంలో పుట్టి సమాజ అభివృద్ధి కోసం పోరాటం పోరాటం చేసినటువంటి వ్యక్తి అంబేద్కర్ అని కొనియాడారు .జిల్లా మీడియా ఇంచార్జ్ కె వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శి పి .బాలరాజు మాట్లాడుతూ భారతదేశ రాజ్యాంగాన్ని రచించినటువంటి వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని భారతదేశ మొట్టమొదట న్యాయశాఖ మంత్రిగా భారతరత్న అవార్డు పొందిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్ గారిని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల గౌరవ అధ్యక్షులు బి రామాంజనేయులు జానకి రామకృష్ణయ్య ఆపస్ నాయకులు సుబ్బారెడ్డి పిఆర్టియు నాయకులు సూర్యుడు నాయక్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# నీతి, నిజాయితీ, నిబద్ధత కలిగిన నాయకుడు యస్ఆర్ శ్రీనివాసులు రెడ్డి

### - పుట్టా సుధాకర్ యాదవ్





బ్రహ్మంగారి మఠం, ఏప్రిల్ 15(తరణం విలేఖరి) : నీతి, నిజాయితీ, నిబద్ధత కలిగిన నాయకుడు యస్ఆర్ శ్రీనివాసులు రెడ్డి అని టీటీడీ మాజీ చైర్మన్, మైదుకూరు తెదేపా ఎమ్మెల్యే అభ్యర్థి పుట్టా సుధాకర్ యాదవ్ కొనియాడారు. పుట్టా సుధాకర్ యాదవ్ మాజీ మంత్రి డియల్ రవీంద్రారెడ్డి ముఖ్య అనుచరుడు యస్ఆర్ శ్రీనివాసులు రెడ్డి ఇంటికి వెళ్లి ఆయనతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా పుట్టా సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ శ్రీనివాసులు రెడ్డి ఒకే పార్టీలో 35 సంవత్సరాలుగా ఉంటూ ప్రజలకు సేవ చేయడం గొప్ప విషయమన్నారు. త్వరలో శ్రీనివాసులు రెడ్డి అనుచరులు తెదేపాలో చేరుతారని పుట్టా సుధాకర్ యాదవ్ తెలిపారు. నా సొంత మండలం బ్రహ్మంగారి మఠం మండలాన్ని జిల్లాలోనే ఆదర్శ మండలంగా అభివృద్ధి చేస్తానని పుట్టా సుధాకర్ యాదవ్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండల తెదేపా అధ్యక్షుడు చెన్నుపల్లె సుబ్బారెడ్డి, మండల సీనియర్ తెదేపా నాయకుడు ముదుమాల పోలిరెడ్డి, మండల తెదేపా ఇన్చార్జి పుట్టా ఆనంద్, మిల్లు శ్రీను, యల్లటూరు సాంబశివారెడ్డి, పూజ శివ యాదవ్, నాగిపోగు గంగయ్య, మునిశేఖర్ రెడ్డి, అన్నవరం సుధాకర్ రెడ్డి, వేమారెడ్డి, గురువిరెడ్డి, మురళి తో సహా యస్ఆర్ శ్రీనివాసులు రెడ్డి అనుచరులు, మండల తెదేపా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్డీఏతో పొత్తు పెట్టుకోవడం ద్వారా పవన్ కళ్యాణ్ పవర్ స్టార్ గా మారతారు.

### 22 ఏళ్లుగా మచ్చలేని పాలన సాగిస్తున్న ఏకైక వ్యక్తి నరేంద్ర మోడీ.
### ప్రతి ఒక్కరూ బిజెపి, టిడిపి జనసేనకు ఓట్లు బదిలీ జరిగేలా కృషి చేయాలి.
### మాజీ ముఖ్యమంత్రి రాజంపేట పార్లమెంట్ అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి.
### తాను గెలిపిస్తే బలిజల కోసం కోటి 50 లక్షలతో ఎకరా స్థలంలో హాస్టల్ ఏర్పాటు చేస్తాం.
### మాజీ ఎమ్మెల్యే టిడిపి అభ్యర్థి షాజహాన్ భాష.




మదనపల్లి ఏప్రిల్ 15, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) కాపు బలిజ సోదరులు ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకొని కూటమిలోని బిజెపి టిడిపి జనసేన పార్టీలకు ఓటు బదిలీ జరిగేలా ప్రజలను చైతన్య వంతులను చేయగలిగితే విజయం మన వైపే ఉంటుందని మాజీ ముఖ్యమంత్రి రాజంపేట పార్లమెంట్ అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. స్థానిక సీఎస్ఐ కమ్యూనిటీ హాల్ నందు జనసేన నాయకులు శ్రీ రామ రామాంజనేయులు ఆధ్వర్యంలో బలిజ కులస్తుల ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి రాజంపేట పార్లమెంట్ అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ నరేంద్ర మోడీ 10 సంవత్సరాలు ప్రధాన మంత్రిగా, 12 సంవత్సరాలు ముఖ్య మంత్రిగా ఎలాంటి అవినీతి ఆరోపణలు లేకుండా దేశం, ప్రజల భవిష్యత్తు కోసం శ్రమజీవిగా ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందారని పేర్కొన్నారు. వైయస్సార్సీపి రాష్ట్రంలో ఎన్నికలను చట్ట బద్ధతలేని వ్యాపారంగా మార్చి వేసిందని విమర్శించారు. బలిజల్లో ఐక్యత కచ్చితంగా రావాలని, అందరిని కలుపుకుని ముందుకు సాగాలని అప్పుడే మెరుగైన అవకాశాలు వస్తాయన్నారు. పవన్ కళ్యాణ్ రాజకీయ పార్టీని స్థాపించి ముందుకు వచ్చారని, పవన్ కళ్యాణ్ కులానికి సంబంధించి నాయకుడు కాదన్నారు. పవన్ పోటీ చేసే పిఠాపురానికి తాను ప్రచారానికి పోతానని అదేవిధంగా మదనపల్లెకు ఆహ్వానిస్తామని ప్రకటించారు. పిఠాపురం అభివృద్ధికి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు 1000 కోట్లు నిధులు మంజూరు చేయడం జరిగిందని స్పష్టం చేశారు. 2024 ఎన్నికల్లో బిజెపి 370 సీట్లు గెలవాలనే లక్ష్యంగా ముందుకు సాగుతోందని చెప్పారు. 2029 ఎన్నికల్లో 33శాతం ఎంపీ, ఎమ్మెల్యేలుగా మహిళలు ఉండ బోతున్నారని ఈ ఘనత బిజెపి దేని అన్నారు. రానున్న ఐదేళ్లలో భారతదేశాన్ని ప్రపంచంలో మూడవ స్థానంలో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా మోదీ అభివృద్ధి చేయనున్నా రన్నారు.టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి షాజహాన్ బాషా మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి అధికారంలోకి రావడం ఖాయమని మదనపల్లెలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా గెలిపిస్తే కోటి యాభై లక్షల రూపాయలు తో ఎకరా స్థలంలో కమ్యూనిటీ భవనం నిర్మించడంతోపాటు విద్యార్థుల కోసం హాస్టల్ ఏర్పాటు చేసి చదువుకునే విధంగా ప్రోత్సహిస్తామని ప్రకటించారు. కాపులకు ఎలాంటి సమస్య వచ్చినా తాను అండగా

ఉంటానని చెప్పారు. కాపులు ఎటువైపు మొగ్గు చూపితే ఆ వైపే విజయం ఉంటుందని అందుకోసం అందరూ కూటమి అభ్యర్థుల గెలుపుకు సహకరించాలని కోరారు. జగన్ పాలనలో అన్ని వ్యవస్థలు కుప్పకూలి పోయాయన్నారు. సూపర్ సిక్స్ పథకాల ద్వారా ప్రజల అభిమానాన్ని చుర గొంటున్నట్లు చెప్పారు. జనసేన నాయకులు శ్రీరామ రామాంజనేయులు మాట్లాడుతూ బలిజలంతా అందర్నీ కలుపుకొని ఐక్యతతో ముందుకు పోదామని పిలుపునిచ్చారు. బలిజలకు సరైన ప్రాతినిథ్యం లేకపోవడం వల్ల సంఘాలను ఏర్పాటు చేసుకొవడం జరిగిందని గుర్తు చేశారు. నేడు జనసేన పార్టీ బలిజల భవిష్యత్తుకుఅండగా నిలిచిందని, వైకాపా రాయల సీమలో కృష్ణదేవరాయల విగ్రహాలను పెడితే ఓట్లు వేసే పరిస్థితి లేదన్నారు. ఈ కార్యక్రమంలో కాపునాడు నాయకులు ఆంజనేయులు, బలిజ నాయకులు దారం అనిత, జంగాల శివరాం రాయల్ కత్తి లక్ష్మన్న, రేగడి ప్రసాద్ కుమార్ రాయల్, బిజెపి జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్, మోహన్, రత్నమ్మ, జంగాల వెంకటరమణ, పూల నాగరాజు, మునిగోపాలకృష్ణ, బ్యాంక్ రమణ, గుండా మనోహర్, సంఘం శ్రీనివాసులు,దారం హరి, అమర్ నారాయణ, పెద్ద సంఖ్యలో బలిజ నేతలు మహిళలు పాల్గొన్నారు.

# వేసవిలో అగ్ని ప్రమాదాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.

### సిఐ యువ రాజ్
### అగ్నిప్రమాదాల నివారణ పై కరపత్రాలను ఆవిష్కరణ.
### అగ్నిమాపక కేంద్రాధికారి జి. శివప్ప
### ఆధ్వర్యంలో వారోత్సవాలు ప్రారంభం.



మదనపల్లి ఏప్రిల్ 15, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :వేసవి కాలంలో అగ్ని ప్రమాదాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మదనపల్లి టూ టౌన్ సిఐ యువ రాజ్ అన్నారు. ఆదివారం మదనపల్లి అగ్నిమాపక కేంద్రం నందు అగ్నిమాపక వారోత్సవాలు 2024 ప్రారంభమయ్యాయి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టూ టౌన్ సిఐ జి.యువరాజ్ హాజ రయ్యారు. ఈ సందర్భంగా అగ్ని ప్రమాదాల నివారణ లపై కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం అయన మాట్లాడుతూ ఎక్కడైనా అగ్ని ప్రమాదం జరిగితే 101 కి, అంబులెన్సు కావాలంటే 108 కి, పోలీస్ కు సమాచారం ఇవ్వాలంటే 100 కి ఫోన్ చెయ్యాలని తెలిపారు. ఈ విషయాలు పట్ల విద్యార్థులు అవగహన కలిగి ఉండాలని చెప్పారు. మదనపల్లి అగ్నిమాపక కేంద్రాధికారి జి. శివప్ప మాట్లాడుతూ అగ్ని ప్రమాదాలు జరగకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు మరియు అగ్ని ప్రమాదాలు జరిగినపుడు తీసుకోవలసిన చర్యల గురించి విద్యార్థులకు వివరించారు. వేసవి కాలం లో అగ్నిమాపక శాఖ ఉపయోగాన్ని క్షుణ్ణంగా వివరించారు. ప్రతి యేటా ఏప్రిల్ 14 నుంచి 20 వరకు అగ్నిమాపక వారోత్సవాలు జరుగుతారని గుర్తు చేశారు. ఇందులో భాగంగా ప్రజలకు అవగాహన సదస్సులు వివిధ కార్యక్రమాలు ద్వారా చైతన్య పర్చడం జరుగు తుందన్నారు. అగ్ని ప్రమాదాలు సంభవించిన వెంటనే 101కు లేదా స్టేషన్ నంబరు 08571-222101 కు వెంటనే ఫోన్ చేసి పూర్తి సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమం లో అగ్ని మాపక సిబ్బంది పురుషోత్తం నాయుడు, అబ్దుల్ అమీర్, ఆనంద్, విజయ్ భాస్కర్ రెడ్డి, విజయ్ కుమార్, ఇమ్రాన్, సుహేన్, రెడ్డి శేఖర్, రాజేంద్ర, మురళి, బాబ్జి, సుధాకర్ రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

# నిస్సార్ అహ్మద్ కు ఆత్మీయ స్వాగతం పలికిన పసుపులేటి చలపతి.

### ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన 2 టన్నుల అరటి పండ్లహారం.
### జన నీరాజనాల మధ్య సాగిన ప్రచారం.



మదనపల్లె ఏప్రిల్ 15, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :కార్యక్రమాలు నిర్వహించడం లో మదనపల్లి మండలం, కురవంక సర్పంచ్ పసుపు లేటి చలపతిది ప్రత్యేక శైలి. ఆదివారం రాత్రి చిప్పిలిలో ఎన్నికల ప్రచారానికి హాజరైన వైకాపా అభ్యర్థి నిస్సార్ అహ్మద్, మాజీ ఎమ్మెల్సీ నరేష్ కుమార్ రెడ్డి, ఏపీ ఎండీసీ చైర్ పర్సన్ షమీం అస్లాం, మార్కెట్ కమిటీ చైర్మన్ తట్టి శ్రీనివాసులు రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ వి.మనూజా రెడ్డి, యువ నాయకులు శశాంక్ రెడ్డి, రాజంపేట పార్లమెంటరీ ప్రధాన కార్యదర్శి లియాఖత్ అలీ, మునిసిపల్ వైస్ చైర్మన్ నూర్ అజాంలకు రెండు టన్నుల అరటిపండ్లతో తయారు చేసిన ప్రత్యేక హారంతో క్రెన్ సహాయం తో అపూర్వ స్వాగతం పలికారు. అనంతరం పసుపులేటి చలపులేటి చలపతి ఆధ్వర్యంలో చిప్పిలిలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నిస్సార్ అహ్మద్ మాట్లాడుతూ ప్రజల శ్రేయస్సు కోసం నిరంతరం పరితపించే నాయకుడు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అన్నారు. నవరత్నాలు అనే సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రజల జీవితాల్లో వెలుగులు నింపారన్నారు. గ్రామ,వార్డు సచివాలయ వ్యవస్థను ఏర్పాటుచేసి ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికి మార్గం వేశారని గుర్తుచేశారు. చిప్పిలి ప్రజలు చూపించిన అభిమానాన్ని మరువలేనని తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే మీ రుణం తీర్చు కుంటానని హామీ ఇచ్చారు. కావున సార్వత్రిక ఎన్నికలో ఎమ్మెల్యే అభ్యర్థి గా తనకు ఎంపీ అభ్యర్థిగా మిథున్ రెడ్డి కి ఫ్యాన్ గుర్తు కి ఓటు వేయాలని కోరారు. నరేష్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ వైయస్ఆర్సీపీ మాత్రమే పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం కట్టుబడి పథకాలను అమలు చేస్తుందన్నారు. డిబిటి పద్దతిలో ప్రతి కుటుంబానికి లబ్ది జరిగిన విషయాన్ని గుర్తు చేశారు. రాష్ట్ర సర్వతోముకాభివృద్ధి చెందాలంటే జగనన్న తోనే సాధ్యం అన్నారు. అనంతరం సర్పంచ్ పసుపులేటి చలపతి మాట్లాడుతూ సంక్షేమ పాలనలో ముఖ్య మంత్రి జగన్ సరికొత్త ఒరవడిని సృష్టించారన్నారు. ఎన్ని కష్టాలు ఎదురైనా ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో వెనుకడు వేయని ఏకైక నాయకుడు అని కితాబునిచ్చారు. తండ్రి వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి ఆశయాలు సాధనే లక్ష్యంగా పాలన చేస్తున్నారన్నారు. సంక్షేమ పథకాలు యధావిధిగా కొనసాగాలంటే మరోసారి జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావాలన్నారు. ప్రతిపక్ష పార్టీల అమలు కానీ హామీల ఉచ్చులో ప్రజలు పడొద్దని సూచించారు. త్వరలో జరుగబోవు ఎన్నికల్లో రాజంపేట ఎంపీగా పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి, మదనపల్లి ఎమ్మెల్యేగా నిస్సార్ అహ్మదులను అఖండ మెజారిటీతో గెలిపించుకుంటామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తల పాల్గొన్నారు.

16.04_Thur-Tharanam 1-8.qxd 4/15/2024 7:12 PM Page 3



# ఎన్డీఏ కూటమి అధికారంలోకి వస్తేనే రాష్ట్ర అభివృద్ధి

## అసెంబ్లీ ఎన్నికల ఇంచార్జ్ రమేష్ నాయుడు

రాజంపేట.ఏప్రిల్. 15 (తరణం ప్రతినిధి)ఆంధ్రప్రదేశ్ లో ఎన్డీఏ కూటమి అధికారంలోకి వస్తేనే రాష్ట్ర అభివృద్ధి చెందుతుందని,రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిన రాష్ట్ర ప్రభుత్వంమూడు తరాలకు సరిపడా అప్పు చేసిన రాష్ట్ర ప్రభుత్వాన్ని గద్దె దించాలని బిజెపి రాజంపేట అసెంబ్లీ ఎన్నికల ఇన్చార్జ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, నంద్యాల జిల్లా ఇంచార్జ్ పోతుగుంట రమేష్ నాయుడు అన్నారు. సోమవారం రాజంపేట పట్టణంలోని బిజెపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ దుర్మార్గపు జగన్ ను గద్దె దించడానికి ఈ కూటమి ఏర్పడిందని ,ఇది రాజకీయ ప్రయోజనాల కోసం ఏర్పడిన కూటమి కాదని, రాష్ట్ర భవిష్యత్తు కోసం ఏర్పడిన కూటమి అని అన్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పులు కుప్పగా మార్చిందని, మూడు తరాలకు సరిపడా అప్పు చేసిందని ఒక్కొక్క తలపై రెండు లక్షల భారం మోపిందని, ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం చేసిన అప్పు 12.5 లక్షల కోట్లు అప్పు చేసిందన్నారు. ప్రతి ఒక్కరి పైన రెండు లక్షల అప్పు రాష్ట్ర ప్రభుత్వం మోపిందని ఇది రాష్ట్ర ప్రజలు చేసుకున్న పాపమా అని ప్రశ్నించారు. రాష్ట్ర సచివాలయాన్ని తాకట్టుపెట్టి 350 కోట్ల అప్పు చేసిన ఘనత ఈ జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని, ఇంకా అనేక ప్రభుత్వ ఆస్తులను, వివిధ కార్పొరేషన్లు తాకట్టు పెట్టి అనేక రకాలైన అప్పులు చేసిన ఘనత జగన్మోహన్ రెడ్డికే దక్కిందని,చేసిన అప్పు ఎక్కడికి పోయిందో తెలియడం లేదని, రాష్ట్రం అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అన్నట్టుగా గ్రామీణ ప్రాంతంలో ముఖ్యంగా రోడ్లు అధ్వానంగా ఉన్నాయన్నారు. మౌలిక సదుపాయాలు కల్పించడంలో పూర్తిగా విఫలమయ్యారని ఆన్నారు. తల లేని ముండేం లాగా రాష్ట్రానికి రాజధాని లేకుండా చేసిన ఘనత ఈ దుర్మార్గపు జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు.



ఇటువంటి దుర్మార్గ పాలన సాగిస్తున్న జగన్మోహన్ రెడ్డికి పాలించే అర్హత లేదని ప్రజలందరూ ఏకమై ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని సాగనంపాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఎస్టీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి పీ. మస్తానయ్య, ఎస్సీ మూర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు టి. హరి ప్రసాద్, పట్టణ అధ్యక్షులు ఏ. గుణవర్మ, కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి పి. పాపయ్య, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి. సూర్యచంద్ర, పార్లమెంటు నాయకులు తోట నగేష్ ,జై చంద్రారెడ్డి, ఎస్సీ మోర్చా పట్టణ అధ్యక్షులు ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పేద పిల్లల విద్యాభివృద్ధికి కృషి చేస్తాం..

## ప్రభుత్వంమంటే ఓవైపు సంక్షేమం..
## మరోవైపు అభివృద్ధి..
## మాజీ మంత్రి, టీడీపీ నెల్లూరు సిటీ అభ్యర్థి
## పొంగూరు నారాయణ

నెల్లూరు ఏప్రిల్ 15(తరణం బ్యూరో )పేద పిల్లల విద్యాభివృద్ధికి కృషి చేస్తామని మాజీ మంత్రి, టీడీపీ నెల్లూరు సిటీ అభ్యర్థి పొంగూరు నారాయణ స్పష్టం చేశారు. నెల్లూరు నగరంలోని 51వ డివిజన్ కపాడిపాళెంలో ఆయన సోమవారం పర్యటించారు.అక్కడకు విచ్చేసిన పొంగూరు నారాయణకు డివిజన్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. పూలమాలలు, దుశ్శాలువాలతో ఆయనను సత్కరించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా పొంగూరు నారాయణ కార్యకర్తలతో కలిసి ఇంటింటికీ తిరుగుతూ ప్రజలను ఆప్యాయంగా పలకరించారు. పొంగూరు నారాయణ మీడియాతో మాట్లాడుతూ..ఈ ప్రాంతంలోని వారి ఆర్థిక పరిస్థితి చాలా తక్కువ అని ఆయన తెలిపారు. ఇక్కడి వారు చాలా మంది చిన్న చిన్న ఎలక్ట్రీషన్, ప్లంబర్,ఏసీ మెకానికల్ పనులపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారన్నారు. ఈ ప్రాంతంలో పిల్లలు చాలా చక్కగా చదువుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఇక్కడ ప్రాంతంలో పర్యటస్తున్నప్పుడు కొంత మంది పిల్లలు బీటెక్, ఏంబీఏ, ఎంసీఏ చదివిన వారు ఉన్నారు.. కానీ వారు తక్కువ మంది ఉన్నారన్నారన్నారు. ఎక్కువ మంది టెన్త్ క్లాసులు, ఇంటర్ చదివిన వారు ఎక్కువ మంది ఉన్నారన్నారు. ప్రజలకు తక్కువ ఆదాయం ఉండే ప్రాంతమిదని , ఇటువంటి ఏరియాపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. నెల్లూరులో ఉన్న మొత్తం 94 వేల ఇళ్లల్లో దాదాపు 84 వేల ఇళ్లు తిరగాను. ఇంకా 14 వేలు ఉన్నాయని అవి కూడా ఎలక్షన్ లోపు కంప్లీట్ చేస్తానన్నారు. నేను గమనించిన కొన్ని ఏరియాలు యనమల వారి దిన్నె, సర్వేపల్లి కాలువ కట్ట, పెన్నా రివర్ కట్ట, కుసుమ హరిజనవాడ, దీన్ దయాళ్ నగర్ వంటి ప్రాంతాల్లో ప్రజల ఆదాయం చాలా తక్కువని.. దానికి కారణం విద్యాభ్యాసం తక్కువని ఆయన తెలిపారు. అయితే ఇప్పుడు పిల్లలు బాగానే చదువుతున్నారని, అయితే ప్రభుత్వం



వారికి కొంత అండగా ఉండాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్లో విద్యకు సంబంధించి చాలా పథకాలు ఉన్నాయన్నారు. ప్రభుత్వపరంగా అయితే ప్రతి ఒక్కరూ డెవలప్ కావడానికి పాలసీ డెసిషన్స్ తీసుకొస్తే ప్రతి ఒక్కరికి చేయూతనందిచడానికి ఆస్కారం ఉంటుందని అభిప్రాయపడ్డారు. కేంద్ర ప్రభుత్వంలో కూడా విద్యకు అధిక ప్రాధాన్యతిస్తూ అనేక సంక్షేమ కార్యక్రమాలు తీసుకోవడం జరిగింది. అదే విధంగా తెలుగుదేశం పార్టీ కూడా మేనిఫెస్టోలో చెప్పిన విధంగా వృద్ధులకు రూ.3 వేలు, దివ్యాంగులకు రూ.6 వేలు పింఛన్ చేయడం జరిగిందన్నారు. 18 సంవత్సరాలు దాటిన పేద మహిళలకు నెలకు రూ.1,500లు ఇవ్వడం జరుగుతుందన్నారు. నిరుద్యోగులందరికీ భృతి కింద రూ. 3 వేలతో కొంత ప్రోత్సాహాన్ని టీడీపీ అందిస్తుందన్నారు. ప్రభుత్వం అంటే ఓ వైపు సంక్షేమ, మరోవైపు అభివృద్ధి చేయాలన్నారు. 2024లో మీ అమూల్యమైన ఓటును తెలుగుదేశం పార్టీ సైకిల్ గుర్తుకు వేసి ఎమ్మెల్యేగా నన్ను, ఎంపీగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని గెలిపించాలని ప్రజలను కోరారు. వేమిరెడ్డి కేంద్రం నుంచి, రాష్ట్రం నుంచి నేను ఫండ్స్ తీసుకొచ్చి నెల్లూరును స్మార్ట్ సిటీగా, దేశంలోనే నెంబర్ వన్ సిటీగా అభివృద్ధి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహ కమిటీ ఆధ్వర్యంలో 133 వ జయంతి వేడుకలు

బ్రహ్మంగారి మఠం, ఏప్రిల్ 15(తరణం విలేఖరి) :భారతదేశంలో అనాదిగా పాతుకుపోయిన కుల వ్యవస్థ అంటరానితనం, అస్పృశ్యత అనే అనాగరిక శిక్షలు, బడుగు బలహీన వర్గాలను దీనస్థితికి దిగజార్చాయి. ఇలాంటి సమాజంలో పుట్టిన ఓ ధృవ తార డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 1891 ఏప్రిల్ 14 వ తేదీన మహారాష్ట్ర రత్నగిరి జిల్లాలోని అంబేవాడలో జన్మించాడు. అంటరాని 'మహర్ కులం'లో పుట్టిన వారు బాల్య దశలోనే అనేక అవమానాలను ఎదుర్కొంటూ అంచలంచలుగా ఎదగడమే కాకుండా రాజ్యాంగ సృష్టికర్తగా దేశానికి, ప్రజలకు ఎనలేని సేవ చేశారని మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహ కమిటీ సభ్యులు అంబేద్కర్ సేవలను కొనియాడారు. పోలీస్ స్టేషన్ సమీపంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద వారి 133 జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ భారతీయ న్యాయవాదిగా ఆర్థిక శాస్త్రవేత్తగా రాజకీయ నేతగా సంఘ సంస్కర్తగా అంటరానితనం కుల నిర్మూలన కోసం ఎంతో కృషి చేశారన్నారు. కొలంబోయా విశ్వ విద్యాలయం నుండి పీహెచ్డీ లండన్ విశ్వవిద్యాలయం నుండి డిఎస్సీ డాక్టరేట్ పట్టా లను పొంది ఆ అరుదైన గౌరవాన్ని సంపాదించుకోవడం జరిగింది. దళితుల సామాజిక రాజకీయ హక్కులు భారత దేశ రాజ్యాంగ వ్యవస్థాపన కోసం ఎంతో కృషి చేశాడు. 1956 లో వారు బౌద్ధ మతాన్ని స్వీకరించడంతో దళితులు సామూహికంగా బౌద్ధమతం లోకి మత మార్పిడి 1990 లో భారత ప్రభుత్వం అత్యున్నత పౌర పురస్కారం భారతరత్న అవార్డును వారికి మరణానంతరం ప్రకటించింది. భారతదేశ చరిత్రలో చిరస్మరణీయంగా నిలిచిన గొప్పమేధావి వారు చేసిన విశేష కృషికి వారి పుట్టినరోజును అంబేద్కర్ జయంతిగా జరుపుకోవడం విశేషం. విశ్వరత్న ప్రపంచ మేధావిగా కీర్తి ప్రతిష్టలు పొందుతున్న భారతరత్న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతిని వరల్డ్ ఈక్వాలిటీ నాలెడ్జ్ డేగా 2021 లో కెనడా ప్రావిన్స్ ఆఫ్ బ్రిటిష్ కొలంబియాగా 54



కామన్వెల్త్ దేశాల అధిపతిగా ఉన్న కెనడా రాణి ఎలిజిబెత్ 2 ప్రకటించినదని అన్నారు. అలాంటి మహనీయుని జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. అనంతరం చిన్నారులతో కోలాటం డీజే భజనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సంపత్ కుమార్, గుడిమే గురవయ్య, ప్రిన్సిపల్ చంద్రశేఖర్, సునీల్, సగిలి రవి, నారాయణ, యర్రంపల్లె జ్ఞానేశ్వర్ రావు, విలియం, ప్రభాకర్, హృదయనాథ్, జగన్, సుభాష్ జగదీష్ ను పాల్గొన్నారు.

# గూడూరు పట్టణంలోని చర్చి వీధిలో అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి.

## ఘటనా స్థలాన్ని పరిశీలించిన..
## డిఎస్పి సూర్యనారాయణ రెడ్డి

నెల్లూరు ఏప్రిల్ 15(తరణం బ్యూరో )గూడూరు పట్టణంలో ఐ సి ఎస్ రోడ్డు పక్కన మస్తానయ్య అనే వ్యక్తి మృతి చెంది ఉండడంతో స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. డి.ఎస్.పి సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు ను అడిగి తెలుసుకున్నారు. పోలీసులు వివరాలు మేరకు మనుబోలు మండలం కొండూరు గ్రామానికి చెందిన మస్తానయ్య అనే వ్యక్తి గుర్తించారు. మృతుడు మస్తానయ్య రక్తపుమడుగులో పడి ఉండడంతో ఈ ప్రమాదం ఎలా స్తంభించింది. అనే కోణంలో పోలీసులు విచారిస్తున్నారు. ఈ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గూడూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి ఒకటో పట్టణ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు .



# త్రాగునీటి సమస్యను పరిష్కరించిన వార్డు మెంబర్ వజ్రాల బ్రహ్మయ్య



బ్రహ్మంగారి మఠం, ఏప్రిల్ 15(తరణం విలేఖరి) : మండల కేంద్ర పరిధిలోని జింకల నగర్ కాలనీలో గత ఐదు నెలలుగా త్రాగునీటి బోరు పనిచేయకపోవడంతో కాలనీ వాసులు త్రాగునీటికి తీవ్ర ఇబ్బందులకు లోనయ్యారు. విషయం తెలుసుకున్న వార్డు మెంబర్ వజ్రాల బ్రహ్మయ్య మోటర్ ను రిపేర్ చేయించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు వార్డు మెంబర్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. అధికారులు, నాయకులు కానీ మా సమస్యను పరిష్కరించలేదని వాపోయారు.

# బసినికొండ - 1 లో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ.

## సూపర్ సిక్స్ పథకాలతో ఇంటింటికి ప్రయోజనం.
## షాజహాన్ బాషా కు పెద్ద ఎత్తున స్వాగతం
## పలికిన ప్రజలు.



మదనపల్లి ఏప్రిల్ 15, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి )మదనపల్లి మండలం బసినికొండ -1 లో జరిగిన బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమానికి ఉమ్మడి పార్టీ ల టిడిపి అభ్యర్థి షాజహాన్ బాషా హాజరయ్యారు. ఆదివారం రాత్రి జరిగిన ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున ప్రజలు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా షాజహాన్ బాషా మాట్లాడుతు త్వరలో రాష్ట్రం లో ఎన్డిఏ ఆధ్వర్యంలో టిడిపి ప్రభుత్వం ఏర్పడనున్నదని చంద్రబాబు ముఖ్య మంత్రి అవుతారని ప్రకటించారు. ఇందుకు ప్రజలంతా ఉమ్మడి పార్టీ ల అభ్యర్థులైన తనకు సైకిల్ గుర్తు కు, రాజంపేట పార్లమెంట్ అభ్యర్థి కిరణ్ కుమార్ రెడ్డి కి పువ్వు గుర్తు కు ఓటు వేసి గెలిపించాలని కోరారు. అలాగే సూపర్ సిక్స్ పథకాలు ప్రజలకు వివరిస్తూ ఏలాంటి అంక్షలు లేకుండా అర్హులైన వారికి అందిస్తామన్నారు. అధికార పార్టీ డబ్బుతో ఓట్లను కొనే ప్రయత్నం చేస్తుందని ఎవరు డబ్బు ఇచ్చిన తీసుకుని ఓట్లు మాత్రం తెలుగుదేశం జనసేన పార్టీ అభ్యర్థులకు వేసి గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమం లో తెలుగు దేశం, జనసేన పార్టీ ల నాయకులు శ్రీరామ్ చిన బాబు, నాదెళ్ల విద్యాసాగర్, నవీన్ చౌదరి, బ్యాంకు రమణ, కత్తి లక్ష్మన్న, బాలు స్వామి, స్థానిక నాయకులు, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# ఎన్డీఏ కూటమి అధికారంలోకి వస్తేనే రజకుల మనుగడ అభివృద్ధి కి బాటలు.

## రజకులు ఆత్మీయ సమావేశం లో మదనపల్లి బీసీ సెల్ అధ్యక్షుడు ముసలికుంట నాగయ్య.



మదనపల్లి ఏప్రిల్ 15, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి )మదనపల్లి మండలం చీకిలబైలు పంచాయతీ పోలవారిపల్లి నందు రజకులు ఆత్మీయ సమావేశానికి ముఖ్య అతిథిగా మదనపల్లి బీసీ సెల్ అధ్యక్షుడు మరియు రాష్ట్ర రజక సంఘాల ఐక్యవేదిక ఉపాధ్యక్షులు ముసలికుంట నాగయ్య హాజరయ్యారు. సోమవారం సుమారు 50 రజక కుటుంబాల ను కలసి మదనపల్లి నియోజకవర్గ తెలుగుదేశం అభ్యర్థి షాజహాన్ బాషా మరియు రాజంపేట పార్లమెంటు అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి లను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా నాగయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో టిడిపి అధికారంలోకి వచ్చే చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితేనే బీసీలకు బలం చేకూరి అన్ని విధాల ప్రయోజనాలు కలుగుతాయి అన్నారు. ఆదరణ పథకం ద్వారా తిరిగి కులవృత్తులకు పూర్వ పరిస్థితి వస్తుందని గుర్తు చేశారు. బీసీలకు రాజకీయ భవిష్యత్తు తెలుగుదేశం పార్టీలోనే ఉంటుందని, ఎన్ ఎన్డిఏ కూటమి అధికారం లోకి వస్తే రాష్ట్రం అప్పుల పరిస్థితుల నుంచి గట్టెక్కి ఆర్థిక పరిపుష్టి ని సాధించడం తోపాటు అభివృద్ధి పథంలో ముందుకు సాగు తుందన్నారు. అంతే కాకుండా రజకుల సంగర్వంగా జీవనం సాగించడం తో పాటు బిసి ల కు భద్రత చట్టం తీసుకు వస్తారన్నారు. నియోజకవర్గం లో రజకుల బలోపేతానికి, అభివృద్ధి కి అండగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రజక రాష్ట్ర సాధికార కమిటీ సభ్యులు ముదిమడుగు రామ్మూర్తి, రజక సంఘం నాయకులు నాగరాజు, గోపాలు, చంద్రశేఖర్, లాభాల గంగమ్మ రజక సంఘం అధ్యక్షురాలు మరియు రజక ఆడ పడుచులు పాల్గొన్నారు.

# వేసవిలో అగ్ని ప్రమాదాలు పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి ఇన్చార్జ్ బి సుదర్శన్ రెడ్డి



లక్కిరెడ్డిపల్లి ఏప్రిల్ 15 తరణం విలేఖరిఅగ్నిమాపక వారోత్సవాలోని భాగంగా రెండవ రోజు న అగ్ని మాపక అధికారి మరియు సిబ్బంది కేంద్రం నుండి కరపత్రాలను పంచుతూ లక్కిరెడ్డిపల్లె బస్ స్టాప్ సర్కిల్ మరియు పెట్రోల్ బంక్ వద్దకు చేరుకొని అక్కడి ప్రజలకి అగ్ని మాపక వారోత్సవాల గురించి తెలియచేసి ప్రమాదం సంభవిస్తే ఎలా ఎదురుకోవాలో తెలిపి వారికీ ఫైర్ జరిగితే వెంటనే స్టేషన్ కు ఫోన్ చేయాలనీ ఫోన్ నంబర్స్ 101 టోల్ ఫ్రీ నెంబర్ ఇంచార్జ్‌బి సుదర్శన్ రెడ్డి

# 17 నుంచి రాజంపేటలో రామాయణ సప్తాహం కార్యక్రమాలు



రాజంపేట,ఏప్రిల్. 15(కరణం ప్రతినిధి)తిరుమల తిరుపతి దేవస్థానము హిందూ ధర్మ ప్రచార పరిషత్తు అన్నమయ్య జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 17వ తేదీ బుధవారం నుంచి వారం రోజులపాటు రామాయణ సప్తాహం కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు జిల్లా ప్రోగ్రాం అసిస్టెంట్ గోపి బాబు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని మెయిన్ రోడ్డులో గల ఆంజనేయస్వామి దేవాలయంలో ప్రతిరోజు సాయంత్రం 6:30 గంటల నుండి ఈ ధార్మిక ఉపన్యాస కార్యక్రమాలు ఉంటాయని ఆయన పేర్కొన్నారు. ఇందులో భాగంగా 17న బుధవారం శ్రీరామనవమి ప్రాధాన్యతను గురించి ధర్మాచార్యులు గంగనపల్లి వెంకటరమణ,18న గురువారం కాకర్ల రాముడు,ధర్మ స్వరూపుడు అనే అంశంపై అరవ రమణయ్య,19న శుక్రవారం రామాయణం సీతా చరిత్ర గురించి విద్వాన్ కొత్త నరసింహులు, శనివారం రామాయణం – జాతికి సందేశం అనే అంశంపై విద్వాన్ పసుపులేటి శంకర్, 21న ఆదివారం రామాయణం – ఇంటింటి కథ అనే అంశంపై యు.పి.రాయుడు, 22న సోమవారం రామాయణం – రామరాజ్యం అనే అంశంపై విద్వాన్ కొత్త నరసింహులు, 23న మంగళవారం చివరి రోజున రామాయణం – సేవాధర్మంపై ధర్మాచార్యులు గంగనపల్లి వెంకటరమణలు ధార్మికోపన్యాసాలు చేయనున్నారని గోపి బాబు తెలిపారు. కావున భక్తులు విరివిగా విచ్చేసి ఈ కార్యక్రమాలను జయప్రదం చేయాలని ఆయన కోరారు. సమూహ దేవాలయాల ఈవో జి. కొండారెడ్డి సహకారంతో ఈ కార్యక్రమాలు నిర్వహించనున్నామని ఆయన చెప్పారు.

# జమ్మలమడుగు అర్బన్ లో సాయుధ బలగాలతో పోలీసుల కవాతు.



కడప ఏప్రిల్ 15 (తరణం క్రైమ్ రిపోర్టర్)జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్ ఆదేశాల మేరకు సోమవారం జమ్మలమడుగు అర్బన్ సి.ఐ కరుణాకర్ ఆధ్వర్యంలో జమ్మలమడుగు పట్టణంలో పోలీస్,"సశస్త్ర సీమాబల్" కేంద్ర బలగాలతో ఫ్లాగ్ మార్చ్ కొనసాగింది.ప్రశాంత వాతావరణంలో సార్వత్రిక ఎన్నికలు నిర్వహించడమే లక్ష్యంగా పోలీసులు సంకల్పించారు. ప్రజల్లో ఉన్న భయాందోళనను పోగొట్టి, రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేలా ప్రశాంత వాతావరణం కల్పించడమే పోలీసుల ధ్యేయమని ప్రజల్లో భరోసా కల్పించారు.

# అంబేద్కర్ ఆశయ సాధనకుజిల్లా యంత్రాంగం కృషి..

## భారతదేశ ఖ్యాతిని దశదిశలా చాటిన గొప్ప మేధావి అంబేద్కర్
## అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ద్వారానే దేశ పౌరులందరికీ ఓటు హక్కు
## జిల్లా కలెక్టర్ హరి నారాయణన్



నెల్లూరు, ఏప్రిల్ 15(తరణం బ్యూరో )ప్రజలందరూ సమాన హక్కులతో సంతోషముగా జీవించాలన్న అంబేద్కర్ ఆశయ సాధనకు జిల్లా యంత్రాంగం కృషి చేస్తుందని జిల్లా కలెక్టర్ ఎం హరి నారాయణన్ పేర్కొన్నారు.అణగారిన వర్గాల ఆశాజ్యోతి, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని, ఆదివారం నగరంలోని వి ఆర్ సి కూడలిలో గల అంబేద్కర్ విగ్రహానికి కలెక్టర్, అధికారులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..భారతావని మదిలో చిరస్థాయిగా నిలిచిపోయే గొప్ప మహనీయుడు, రాజనీతిజ్ఞుడు అంబేద్కర్ అని, ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రపంచదేశాల్లో భారతదేశ ఖ్యాతిని ఇనుమడింపజేసేలా గొప్ప రాజ్యాంగాన్ని మనకు అందించిన గొప్ప మేధావి అంబేద్కర్ అని కొనియాడారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత దేశ ప్రజలందరూ అన్ని హక్కులతో స్వేచ్ఛగా జీవించడానికి ప్రధాన కారణం అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగమేనని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా మతాలు, కులాలు, జాతి, లింగ వివక్ష లేకుండా మొట్టమొదటిసారిగా మన దేశంలోనే 1950లో ప్రతి ఒక్కరికి రాజ్యాంగం ద్వారా ఓటు హక్కు కల్పించిన గొప్ప దార్శనీకుడు అంబేద్కర్ అని అన్నారు. 2024 సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి నిర్వహించుకోవడం మనందరికి ఎంతో గర్వకారణం అని ఈ సందర్భంగా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ లవన్న, ఐ టి డి ఏ పి ఓ మందా రాణి,సోషల్ వెల్ఫేర్ డి డి రమేష్,జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి, వెంకటయ్య, పీడీ హౌసింగ్ నాగరాజు, ఏ పి యం ఐ పి పిడి శ్రీనివాసులు, ఐసీడీఎస్ పీడీ హేనా సుజాన్,సమాచార శాఖ డి డి సదారావు వివిధ శాఖల జిల్లా అధికారులు, పాల్గొన్నారు.

# టీడీపీ నుండి వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరిన సుమారు 300 కుటుంబాలు

## - ప్రభుత్వ సంక్షేమ పాలనకు ఆకర్షితులై వైసీపీలో చేరామన్న కుటుంబాలు





బ్రహ్మంగారి మఠం, ఏప్రిల్ 15(తరణం విలేఖరి) : మండలంలోని డి. నేలటూరు పంచాయతీ పరిధిలో టీడీపీ క్లస్టర్ ఇంచార్జి వివేకానంద రెడ్డి వారి అనుచరులు సుమారు 300 కుటుంబాలు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మైదుకూరు ఎమ్మెల్యే అభ్యర్థి శెట్టిపల్లె రఘురామిరెడ్డి మరియు మైదుకూరు నియోజకవర్గ వై.యస్.ఆర్.సీపీ సమన్వయకర్త శెట్టిపల్లె నాగిరెడ్డి ఆధ్వర్యంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం పేద ప్రజల కోసం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాల అమలు తీరుకు ఆకర్షితులై వైసీపీలో చేరుతున్నామని పార్టీలో చేరిన వారు ఆనందం వ్యక్తం చేశారు. ఈ ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థుల గెలుపు కోసం నిష్పక్షపాతంగా పనిచేస్తామని, పార్టీ ఆశయాలకు అనుగుణంగా అధిష్టానం ఆదేశాలు, మార్గదర్శకాలను అనుసరించి చివరి దాకా వైసీపీ పార్టీ పటిష్టత కోసం కృషి చేస్తామని వారు ఈ సందర్భంగా తెలిపారు. ఈ సందర్భంగా మైదుకూరు ఎమ్మెల్యే అభ్యర్థి శెట్టిపల్లె రఘురామిరెడ్డి మాట్లాడుతూ గడచిన ఐదు సంవత్సరాల పాటు బడుగు బలహీన వర్గాల తోపాటు అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలతో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టిన ఏకైక ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఒక్కరేనని పేర్కొన్నారు. సోమవారం మండలంలోని డి. నేలటూరు పంచాయతీలో ఏర్పాటు చేసిన సమావేశంలో వివేకానంద రెడ్డి, శ్రీరామరాజు, రామయ్య ఆధ్వర్యంలో సుమారు 300 కుటుంబాలు టీడీపీ నుండి వైసీపీ గూటికి ఎమ్మెల్యే సమక్షంలో చేరడం జరిగింది. ఈ సందర్భంగా శెట్టిపల్లె నాగిరెడ్డి మాట్లాడుతూ పార్టీల అతీతంగా సంక్షేమ ఫలాలు ప్రతి పేద కుటుంబానికి అందించారని అలాగే ప్రతి కుటుంబానికి 70 వేల నుండి రెండు లక్షల రూపాయల వరకు ఆదాయం చేకూరే లాగా వారి ఖాతాలో బటన్ నొక్కి అందించిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి కె సాధ్యపడుతుందని ఇలాంటి సంక్షేమ పథకాలతో పాటు మరెన్నో అమలు జరగాలంటే రానున్న సార్వత్రిక ఎన్నికలలో ఎమ్మెల్యే అభ్యర్థి రఘురామిరెడ్డిని, ఎంపీ అభ్యర్థి వైయస్ అవినాష్ రెడ్డిని అఖండ మెజార్టీతో గెలిపించి రాష్ట్ర ముఖ్యమంత్రిగా మరోసారి వైయస్ జగన్ మోహన్ రెడ్డికి అవకాశం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బి.మఠం జడ్పిటిసి రామగోవింద రెడ్డి, ఎంపీపీ వీరనారాయణ రెడ్డి, మండల వైసీపీ అధ్యక్షులు రత్నకుమార్ యాదవ్, సహకార పరపతి సంఘం చైర్మన్ నేలటూరి సుబ్బారెడ్డి, డైరెక్టర్ గంగాధర్ రెడ్డి,సీనియర్ నాయకులు రెడ్యం వెంకట సుబ్బారెడ్డి, రెడ్యం చంద్ర శేఖర్ రెడ్డి, జిల్లా వక్ఫ్ బోర్డ్ చైర్మన్ మదీన దస్తగిరి,మైదుకూరు ఎంపీపీ రఘురామిరెడ్డి, జడ్పీటీసీ సుబ్బారెడ్డి, చాపాడు ఎంపీపీ లక్షుమయ్య యాదవ్, జడ్పీటీసీ శాంతరాజు, దువ్వూరు ఎంపీపీ జయచంద్రారెడ్డి, చౌదరివారి పల్లె సర్పంచ్ పెద్దిరెడ్డి చిన్న ఓబుల్ రెడ్డి, లోమడ జయరామిరెడ్డి,జయసుబ్బా రెడ్డి,శెట్టిపల్లె రమేష్ రెడ్డి తోపాటు వివిధ పంచాయతీల సర్పంచులు, ఎంపీటీసీలు తోపాటు ఐదు మండలాల ఎంపీపీలు, జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, కార్యకర్తలు, అభిమానులు వందలాది మంది పాల్గొన్నారు.

# నేడే మదనపల్లి లో ఏపీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు షర్మిలరెడ్డి పర్యటన.

## విజయ వంతం చేయాలని ఎమ్మెల్యే అభ్యర్థి మల్లెల పవన్ కుమార్ రెడ్డి పిలుపు.



మదనపల్లి ఏప్రిల్ 15, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :మదనపల్లో మంగళవారం ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు షర్మిలరెడ్డి పర్యటన ను విజయ వంతం చేయాలని మల్లెల ఫౌండేషన్ వ్యవస్థాపకులు మరియు మదనపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మల్లెల పవన్ కుమార్ రెడ్డి పిలుపు నిచ్చారు. సోమవారం స్థానిక నిమ్మన పల్లి సర్కిల్ నందు కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో అయన మాట్లాడుతూ పీలేరు నియోజకవర్గం లో న్యాయ యాత్ర ముగించు కొని మదనపల్లి కి మంగళవారం మధ్యాహ్నం 3.30 గంటలకు చేరుకొంటారని వెళ్ళ డించారు. సిటీయం మీదుగా ఆరోగ్య వరం, ఆర్టీసీ బస్టాండ్, టౌన్ బ్యాంకు సర్కిల్ నుండి బెంగుళూరు బస్టాండ్ కు చేరుకొని అక్కడ వాహనం పైనుండి ప్రజల ను ఉద్దేశించి ప్రసంగిస్తారన్నారు. కావున షర్మిల న్యాయ యాత్ర కు కుల మత రాజకీయాలకు అతీతంగా పెద్ద ఎత్తున ప్రజలు తరలి వచ్చి జయప్రదం చేయాలని కోరారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో ఇండియా కూటమి తరపన సిపిఐ, సిపియం, అమాద్మి పార్టీ నుండి పార్టీ నాయకులు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున తరలి రావాలన్నారు. సీపీయం నాయకులు శ్రీనివాసులు మాట్లాడుతూ ఇండియా కూటమి లో వామ పక్ష పార్టీ లు మరియు ఆమ్ ఆద్మీ పార్టీ కలసి మదనపల్లి నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మల్లెల పవన్ కుమార్ రెడ్డి కి మద్దతుగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు షర్మిల రెడ్డి న్యాయ యాత్ర ను విజయ వంతం చేయడం లో తాము కీలక పాత్ర పోషిస్తామన్నారు. మతోన్మాద ఎన్డీఏ పార్టీ ని ఓడించే ఉద్దేశ్యం లో ఇండియా కూటమి అభ్యర్థులు విజయానికి అందరం పనిచేయడం జరుగు తుందన్నారు. అదే విధంగా రాష్ట్రం లో నిరంకుశ పాలన సాగిస్తున్న వైకాపా ను ఇంటికి సాగనంపడానికి ఓటు హక్కు ను సద్వినియోగం చేసుకొనేలా ప్రజలను చైతన్య పర్చుతమన్నారు. సీపీఐ నాయకులు శివారెడ్డి మాట్లాడుతూ మదనపల్లి లో సేవా కార్యక్రమాలతో సుపరిచితులైన మల్లెల పవన్ కుమార్ రెడ్డి గెలుపుకు అందరూ కలసి వస్తారన్నారు. రాష్ట్రానికి హోదా, ప్యాకేజి ఇవ్వకుండా, ప్రాజెక్టు లకు నిధులు ఇవ్వని రాష్ట్ర ప్రయోజనాలు కాల రాసిన పార్టీ లను ఇంటికి సాగనంపాలని కొరారు. విద్యార్థులకు స్కాలర్షిప్స్, రైతులు పండించే పంటలకు ఎంఎస్పి కి చట్ట బద్ధత ఉద్యోగాల భర్తీ ఇండియా కూటమి ద్వారా నే జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం లో నాయకులు మురళి, జి. కృష్ణ మూర్తి, మాధవ్, సురేంద్ర రెడ్డి, లక్ష్మి పతి తో పాటు పలువురు పాల్గొన్నారు.

16.04_Thur-Tharanam 1-8.qxd 4/15/2024 7:13 PM Page 5



# భేరి లోకేష్ యాదవ్ పుట్టు పంచెల కార్యక్రమంలో కుటుంబ సమేతంగా పాల్గొన్న అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్

శేరిలింగంపల్లి, ఏప్రిల్ 15 (తరణం ప్రతినిధి):పూడూరు మండల్ మిట్ట కంకల్ గ్రామం లో బంగారు మైసమ్మ ఆలయం దగ్గర భేరి పద్మ యాదవ్, భేరి కృష్ణ యాదవ్ ల కుమారుడు భేరి లోకేష్ యాదవ్ పుట్టుపంచల కార్యక్రమంలో కుటుంబ సమేతంగా పాల్గొన్న బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్. ఈ సందర్భంగా భేరి రామచందర్ యాదవ్ మాట్లాడుతూ.. చిరంజీవి బేరి లోకేష్ యాదవ్ ను నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సంతోషాలతో ఉండాలని అదేవిధంగా చక్కగా చదువుకొని ఉన్నత శిఖరాలను అందుకోవాలని అభివృద్ధి పథాన పయనించాలని మంచి విలువలతో ఈ సమాజంలో జీవించాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బేరి ఆంజనేయులు యాదవ్, భేరీ లక్ష్మి, రఘురాములు యాదవ్, భేరీ రామయ్య యాదవ్, రాములమ్మ, యాదయ్య, యాదమ్మ, భీమయ్య, ప్రమీల, సంఖ్య, భేరీ కృష్ణ యాదవ్, భేరీ సురేష్ యాదవ్, అనురాధ యాదవ్, గంగాడ రవి యాదవ్, తిరుమలమ్మ, జగమ్మ, జె యాదయ్య, ముత్యాలు, ఎం పవన్ యాదవ్, బేరి శ్రీనివాస్ యాదవ్, చిట్యాల పత్తి కృష్ణ యాదవ్, నరేష్ యాదవ్, గూడూరు రాజు యాదవ్, మొగ్రి బందయ్యా, మిద్దె గూడెం శివ, ప్రవీణ్, గ్రామ పెద్దలు, మహిళలు, యువజన



నాయకులు, తదితరులు పాల్గొని భేరీ లోకేష్ యాదవ్ ఆశీర్వదించారు.

# రాములోరి కళ్యాణానికి ముస్తాబైన ఆలయాలు

ఖానాపూర్ ఏప్రిల్ 15(తరణం బ్యూరో) ప్రతి ఏటా జరిగే సీతారాములోరి కళ్యాణానికి నిర్మల్ జిల్లాలోని ఆలయాలు ముస్తాబయ్యాయి బుధవారం శ్రీరామనవమి సందర్భంగా కళ్యాణం నిర్వహించే దిశలో ఆలయ కమిటీలు అత్యంత భక్తిశ్రద్ధలతో హనుమాన్ దీక్ష పరులతో ఆలయాలను శుద్ధి చేశారు ప్రత్యేక భద్రాచలం తరహాలోసీతా రాములవారి కళ్యాణాన్ని ఆయా ఆలయాల అర్చకులతో పాటు వేద పండితులు చక్రపాణి వాసుదేవా చార్యులు డాక్టర్ నరసింహమూర్తి రామోజీల రామకృష్ణ శర్మ సందీప్ శర్మ ఆనంద్ శర్మ రవి నాగరాజు రాఘవ శర్మ రాజు శర్మ శరత్ శర్మ లతో పాటు పలువురు కళ్యాణ ప్రక్రియను కన్నులకింపుగా రామచరితను వినిపిస్తూ జరిపిస్తారు ఈ వేడుకను చూసేందుకు ఖానాపూర్ పట్టణంలోని అతి పురాతన ఆలయం శ్రీరామ్ నగర్ లో గల శ్రీ సీతారామచంద్ర ఆలయం తో పాటు మస్కాపూర్ లోని రామాలయం కదం రామాలయం తదితరాలయాల్లో గ్రామ పెద్దలు పెళ్లి పెద్దలుగా వ్యవహరించి సీతారాముల కళ్యాణాన్ని జరుపుకుంటారు ఈ సందర్భంగా ఆలయాల్లో స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించి ఒడిబియ్యం స్వామివారికి పోసి అక్షింతలను తమ ఇండ్లలోకి తీసుకెళ్లడం ఆనవాయితీ కాగా ఈ కళ్యాణానికి ముందు నవరాత్రుల సందర్భంగా సేవా కార్యక్రమాలతో పాటు రామనవమి రోజు కళ్యాణ అనంతరం స్వామివారి ఊరేగింపు సేవ జరుగుతుంది ఈ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిర్మల్ ఎస్పీ జానకి షర్మిల ఆదేశాల మేరకు ఖానాపూర్




ప్రాంతంలో జరిగే ఈ కళ్యాణోత్సవానికి సిఐ సైదారావు ఎస్ఐ లింబాద్రి లు శాంతిభద్రతలను పరిరక్షిస్తారు

# డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకల్లో ఖాసీం సార్ తో కలిసి పాల్గొన్న కార్పొరేటర్..రాగం నాగేందర్ యాదవ్

శేరిలింగంపల్లి, ఏప్రిల్ 15 (తరణం ప్రతినిధి):డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 133వ జయంతి పురస్కరించుకొని శేరిలింగంపల్లి డివిజన్ లోని గోపినగర్ దర్గా, రాజీవ్ గృహకల్ప లో రాగం దంపతులచే తమ సొంత ఖర్చులతో నిర్మించిన గోపినగర్ లో అంబేద్కర్ భవన్ లో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్, ఖాసీం సార్ ముఖ్య అతిథులుగా విచ్చేసి పూలమాలవేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా గోపినగర్ దర్గా వద్ద ఏర్పాటుచేసిన మెడికల్ క్యాంపు ను ప్రారంభించారు. ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించడం అభినంద నీయమని అన్నారు. ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం గోపినగర్ ఏసీ,ఎస్టీ అసోసియేషన్ అధ్యక్షులు జి నర్సింహ, సత్యం ఆధ్వర్యంలో జరిగిన అంబేద్కర్ భవన్ లో అంబేద్కర్ జయంతి సందర్భంగా ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమమును కార్పొరేటర్ ప్రారంభించి స్వయంగా ప్రజలకు వడ్డించారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ.. వారిని స్మరించుకొని వారి ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవటం ప్రతిఒక్కరి బాధ్యత అన్నారు. అంబేద్కర్ స్ఫూర్తితో గత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దళితుల సంక్షేమానికి ఎన్నో పథకాలను తీసుకువచ్చి దళితుల సాధికారతకు పాటుపడిందని, దళిత బంధుతో విప్లవాత్మకమైన మార్పులు తీసుకువచ్చిందని అన్నారు. ఈ సందర్భంగా గుల్మొహార్ పార్క్ కాలనీ అధ్యక్షులు ఖాసీం మాట్లాడుతూ..అన్ని వర్గాల ప్రజలకు అభివృద్ధి ఫలాలు ఎలా అందాలో గొప్ప నిర్దేశం చేసిన వ్యక్తి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని అన్నారు. వారి కీర్తికి గుర్తింపుగా హైదరాబాద్ లో 125 అడుగుల విగ్రహాన్ని నిర్మించి గౌరవిస్తుందన్నారు. అంబేద్కర్ ఒక జాతికి చెందిన వ్యక్తి కాదని అన్ని వర్గాల ఆరాధ్య దైవమన్నరు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చూపిన స్ఫూర్తితో ప్రతిఒక్కరు వారి అడుగుజాడల్లో నడవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, జి.నర్సింహ, కె.ఎన్.రాములు, వార్డ్



మెంబర్ శ్రీకళ, ప్రొఫెసర్ పసునూరి రవీందర్, సీనియర్ పాత్రికేయులు వినయ్ గౌడ్, కృష్ణ, శ్రీనివాస్, గోపినగర్ దర్గా: ముసలయ్య, హనుమంతు రావు, దస్తగీర్, రామమూర్తి, జగదీష్, సుభాష్ రవి, శంకర్, రజాక్, ఖాజా, రియాజ్, ఇజాజ్, గఫూర్, అబ్దుల్ గని, ఇర్ఫాన్, ఇలియాస్, వెంకటేష్, ఏసు, రాజీవ్ గృహకల్ప సుధారాణి, భాగ్యలక్ష్మి, జయ, బసవయ్య, జమ్మయ్య, హనుమంతు, గౌతమ్, బాలయ్య, రాజు, గోరప్ప, షఫీ, ఎల్లప్ప, కళ్యాణి, కుమారి, శశికళ, కాలనీ వాసులు, గోపినగర్ వాసులు ఆనంద్ కుమార్, సత్యనారాయణ, తుకారాం, రాజేందర్, దేవి ప్రసాద్, సుధాకర్, గోపిదాస్, నరసింహ, మనీష్, రవి, శంకర్ బ్యాండ్ రాజు, చంద్రకాంత్, కిరణ్, గౌతమ్, తదితరులు పాల్గొన్నారు.

# యువత చెడు వ్యసనాలను విడనాడాలి యోగానంద సరస్వతి స్వామి

## ఘనంగా అఖండ హనుమాన్ చాలీసా పారాయణం

ఖానాపూర్ ఏప్రిల్ 15(తరణం బ్యూరో) ఆధ్యాత్మిక దైవభక్తితో పాటు చెడు వ్యసనాలను యువత విడనాడాలని స్వామి యోగానంద సరస్వతి అన్నారు ఖానాపూర్ మండలం సుజాపూర్ సుర్జాపూర్ గ్రామంలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర ఆలయ ప్రాంగణంలో జరిగిన అఖండ హనుమాన్ చాలీసా పారాయణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు భక్తిశ్రద్ధలు ఉంటేనే జీవితం క్రమశిక్షణతో నడుస్తోందని హిందువుగా పుట్టిన ప్రతి వ్యక్తి శ్రీరామచంద్రుని పూజించాలని ప్రతి ఒక్కరు నుదుటిన బొట్టు ధరించి ఆలయాలకు వెళ్లాలని అన్నారు దైవ భక్తుని కొనసాగించాలని కోరారుకార్యక్రమం అత్యంత వైభవంగా హనుమాన్ నామస్మరణతో మారు మోగింది ఈ కార్యక్రమం ఆలయ అర్చకులు కోటపల్లి అనిష్ ఆచార్య, నితీష్ ఆధ్వర్యంలో స్థానిక వేద పండితులు డాక్టర్ చక్రపాణి నరసింహమూర్తి పర్యవేక్షణలో జరిగింది వేలాది మంది హనుమాన్ దీక్ష పరులు పాల్గొని 54 సార్లు అఖండ హనుమాన్ చాలీసా ను హనుమాన్ ఉపవాసకులు కొండగట్టు భోగ శ్రీనివాస్ కరీంనగర్ ఆర్కెస్ట్రా బృందంతే ఘనంగా ఆలపించారు ప్రతి ఏడ జరిగే ఈ కార్యక్రమం ఘనంగా నిర్వహించగా స్థానిక ఎమ్మెల్యే బొజ్జు పటేల్ వెంకటేశ్వర ఆలయంలో మెట్టు మెట్టుకు కొబ్బరికాయలు కొట్టి హనుమాన్ పూజకు హాజరై పండితులచే ప్రత్యేక పూజలు పొందారు ఈ కార్యక్రమంలో ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్ రాజురాసత్యం వైస్ చైర్మన్ సంతోష్ జడ్పిటిసి ఆకుల రాజమణి వెంకటా గౌడ్ ఎంపిటిసి జంగిల్ శంకర్ బిక్కి రాజన్న పన్నాల వెంకట్రాములు గాజుల శ్రీనివాస్ తునికి మహేందర్ దయానంద్ సత్యం గంగనార్సయ్ నిమ్మల రమేష్ శంకర్ సుర్జపూర్ దేవస్థాన కమిటీ సభ్యులు పాల్గొని



కార్యక్రమాన్ని విజయవంతం చేశారు ఈ సందర్భంగా మహా అన్నదానం జరిగింది

# అవగాహన లేకనే వెంచర్లపై ఆరోపణ

ఖానాపూర్ ఏప్రిల్ 15(తరణం బ్యూరో) వెంచర్ల పై అవగాహన లేక మున్సిపల్ పాలకవర్గం ఆరోపిస్తున్నారని మున్సిపాలిటీకి ముందు మూడు సంవత్సరాల క్రితమే మేజర్ గ్రామపంచాయతీలో అనుమతులు పొంది ప్లాట్లు వేసామని వెంచర్ దార్లు అన్నారు జరిగి కొన్నిఏళ్ళయి, కొన్ని చోట్ల నిర్మాణాలు కూడా తలపెట్టారని బిల్డర్లు ఆరోపించారు పలుమార్లు మున్సిపల్ శాఖ తరఫున నోటీసులు జారీచేసిన దానికి సమాధానం ఇచ్చి సంతృప్తి పరచామని అన్నారు కొత్తగా ఏర్పాటు అయిన పాలకవర్గం తిరిగి అక్రమ వెంచర్ లంటూ ఆరోపించడం హాస్యాస్పదమని 6 వార్డు 11వ వార్డులో సక్రమంగానే వెంచర్లు జరిగాయని వివరించారు ఒక సమావేశానికి సంబంధించి తమ స్థలంలో అనుమతించకపోతే కక్ష పట్టి ఇలాంటి చర్యలకు పల్పడ్తున్నరని అన్నారు ఇది సరైన పద్ధతి కాదని మున్సిపల్ పల్క వర్గానికి హితవు పలికారు ఏదైనా శాఖ పరంగా చట్టపరంగా తాము కూడా కట్టుబడి

ఉన్నామని నిరాధారమైన ఆరోపణలు చేస్తే ప్రజల్ని తప్పుదోవ పట్టి%శీ%చే విధంగా ఉంటుందని అన్నారు

# యువత అంబేద్కర్ ఆశయాలు పాటించాలి

**: జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల**



నిర్మల్ ఏప్రిల్ 15(తరణం బ్యూరో) యువత అంబేద్కర్ ఆశయ సాధన కోసం కృషి చేయాలని నిర్మల్ జిల్లా క్యాంపు కార్యాలయంలో ఎస్పీ డా.బాబా సాహెబ్ అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా అన్నారు భారత రాజ్యాంగ నిర్మాత, దళిత హక్కులకు మార్గదర్శకుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ%ౌ% భీంరావ్ రాంజీ అంబేద్కర్ ఒక ప్రముఖ భారతీయ న్యాయవాది, ఆర్థిక శాస్త్రవేత్త, రాజకీయ నేత, సంఘ సంస్కర్త అని అంటరానితనం, కుల నిర్మూలన కోసం ఎంతో కృషి చేశాడని అన్నారు స్వాతంత్ర్య భారతదేశపు మొట్టమొదటి కేంద్ర న్యాయశాఖ మంత్రి, రాజ్యాంగ శిల్పిఅని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, అతి పెద్ద ప్రజాస్వామ్య దేశంలో భారత రాజ్యాంగాన్ని రచించి దేశానికి దిశా నిర్దేశం చేసిన మహానీయుడని కొనియాడారు. అంబేద్కర్ ఆశయాల సాధన దిశగా నేటి యువత నడుం బిగించి ఆయనను ఆదర్శంగా స్ఫూర్తిగా తీసుకోని ముందుకు సాగాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డిఎస్పీ గంగా రెడ్డి ఎ.ఓ యోనౌస్ అలీ ప్రవీణ్ కుమార్ ఎస్బి ఇన్స్పెక్టర్, నిర్మల్ పట్టణ గ్రామీణ సి.ఐ.లు, అనిల్, శ్రీనివాస్, ఆర్ఐ లు సైలేందర్, రామ్ నిరంజన్, రామ కృష్ణ, డి.పి.ఓ సుపేరిండెంట్ శ్రీనివాస్, ఎస్.ఐ.లు, ఆర్.ఎస్.ఐ లు, సి.సి పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొని చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగ నివాళులర్పిం చారు.

# అంబేద్కర్ కు ఘన నివాళి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ సిబ్బంది



నిర్మల్ ఏప్రిల్ 15(తరణం బ్యూరో)రాజ్యాంగకర్త డాక్టర్ బీ.ఆర్. అంబేద్కర్ 133 వ జయంతి సందర్భంగా ట్యాంక్ బండ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పూలమాల వేసిఘన నివాలులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్.డీ.వో. రత్నకళ్యాణి, జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి రాజేశ్వర్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ జయంతి వేడుకలో కలెక్టర్ పాల్గొని, అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రాజు, అర్.డీ.వో రత్నకళ్యాణి, జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి రాజేశ్వర్ గౌడ్, డి పి ఆర్ వో విష్ణు ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు. అంబేద్కర్ ఆశయ సాధనకు అందరు కృషి చేయాలన్నారు

# బిల్డర్లు, వ్యాపారులతో కలిసి ఆత్మీయ సమేళనంలో పాల్గొన్న..బిల్డర్ కృష్ణ



పఠాన్ చేరు, ఏప్రిల్ 15 (తరణం ప్రతినిధి):పఠాన్ చేరు నియోజకవర్గంలోని బీరం గూడ లో బిల్డర్ కృష్ణ నివాసంలో కలిసిన హైదరాబాదులో నివాసం ఉంటున్న కందుకూరు నియోజకవర్గం ప్రజలు ఆత్మీయ సమావేశం పాల్గొన్న వ్యాపారవేత్తలు, బిల్డర్లు వైసీపీ కందుకూరు ఎమ్మెల్యే అభ్యర్థి బుర్ర మధుసూదన్ యాదవ్ ను ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జాతీయ బీసీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ కు చెందిన డబ్బు కొట్టు హరిబాబు యాదవ్ ఎంపిటిసి మాపాడు రమేష్, పోకూరి, ర..య్య పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# భారతరత్న బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఘన నివాళులు

## కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి..జగదీశ్వర్ గౌడ్




శేరిలింగంపల్లి, ఏప్రిల్ 15 (తరణం ప్రతినిధి):శేరిలింగంపల్లి నియోజకవర్గం సమసమాజ స్వాప్నికుడు, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డా. బి.ఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆ మహనీయుని ఎనలేని దేశ సేవను గుర్తుచేసుకోవాలి అని శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వి.జగదీశ్వర్ గౌడ్ అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్.బి.ఆర్.అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని మాదాపూర్ డివిజన్ పరిధిలోని సాయి నగర్ డాక్టర్. బి.ఆర్.బాబాసాహెబ్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలను పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం నిర్వాహకులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి ప్రజలకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో నల్ల సంజీవరెడ్డి, రఘునందన్ రెడ్డి, విజయభాస్కర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# అమీన్ పూర్ లో ఘనంగా అంబిద్కర్ జయంతి వేడుకలు పాల్గొన్న..తుమ్మల పాండురంగారెడ్డి



పఠాన్ చేరు, ఏప్రిల్ 15 (తరణం ప్రతినిధి):పఠాన్ చేరు నియోజకవర్గంలోని రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 133వ జయంతిని పురస్కరించుకొని అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పూలమాలవేసి ఘన నివాళులు అర్పించిన అమీన్ పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగ రెడ్డి. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కల్పన ఉపేందర్ రెడ్డి, కొల్లూరు చంద్రకళ గోపాల్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు రాజు, మహిపాల్ రెడ్డి, కొల్లూరి యాదగిరి, ఆంజనేయులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# హస్తం గుర్తుకే ఓటేద్దాం కాంగ్రెస్ పార్టీనే గెలిపిద్దాం

## భారీ మెజారిటీతో గెలిపించి కాంగ్రెస్ జెండా ఎగురవేస్తాం..జగదీష్ గౌడ్



శేరిలింగంపల్లి, ఏప్రిల్ 15 (తరణం ప్రతినిధి):చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్.జి.రంజిత్ రెడ్డికి సంపూర్ణ మద్దతుగా నిలుస్తున్న శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలు ముక్తకంఠంతో కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థికి ఓటు వేసి గెలిపిస్తామని తెలియజేసారు.శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని పాపిరెడ్డి కాలనీలో ఇంటింటికి ప్రచారంలో పాల్గొన్న శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జి వి.జగదీశ్వర్ గౌడ్. ఎంబిసి కార్పొరేషన్ చైర్మన్ జేరిపేటి జైపాల్, ఎంపీ అభ్యర్థి డాక్టర్.జి.రంజిత్ రెడ్డి సతీమణి సీత రంజిత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు కోరారు. సీఎం ఏ.రేవంత్ రెడ్డి నాయకత్వంలో అభివృదే ప్రధాన ఎజెండాగా ముందుకు సాగుతున్నారని, చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థిని గెలిపిస్తే నియోజకవర్గన్ని మరింత అభివృద్ధి చేసుకునే అవకాశం ఉందని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు, నల్ల సంజీవరెడ్డి, మహిళలు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి చేవెళ్ల పార్లమెంట్ మహిళా మోర్చా కో కన్వీనర్ గా నియమితులైనకొత్తపల్లి పద్మ కు శుభాకాంక్షలు తెలియజేసిన..కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి



శేరిలింగంపల్లి, ఏప్రిల్ 15 (తరణం ప్రతినిధి):శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని గచ్చిబౌలి డివిజన్ పరిధిలో గల గోపనపల్లిలో గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ కార్యాలయంలో శనివారం భారతీయ జనతా పార్టీ చేవెళ్ల పార్లమెంట్ మహిళా మోర్చా కో కన్వీనర్ గా నియమితులైన కొత్తపల్లి పద్మని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసిన గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా రూరల్ మహిళ మోర్చా ప్రధాన కార్యదర్శి మెర్రీ సాలేమన్, గచ్చిబౌలి డివిజన్ మహిళా మోర్చా అధ్యక్షురాలు చిలుకూరి మహేశ్వరి, గచ్చిబౌలి డివిజన్ కార్యదర్శి సుజాత, గచ్చిబౌలి డివిజన్ ఉపాధ్యక్షులు తిరుపతి, శేరిలింగంపల్లి డివిజన్ మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు పార్వతి, తదితరులు పాల్గొన్నారు.

# సమాన హక్కులు రాజ్యాంగం ద్వారా కల్పించిన మహనీయుడు

## బీఆర్ అంబేద్కర్..కార్పొరేటర్ హమీద్ పటేల్



శేరిలింగంపల్లి, ఏప్రిల్ 15 (తరణం ప్రతినిధి):శేరిలింగంపల్లి నియోజకవర్గం బాబా సాహెబ్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 133 వ జయంతి సందర్భంగా కొండాపూర్ డివిజన్ పరిధిలోని సిద్దిక్ నగర్ లోని అంబేద్కర్ కూడలి వద్ద ఉన్న బాబా సాహెబ్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్, స్థానిక నాయకులతో కలసి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్ మాట్లాడుతూ..బడుగు బలహీన వర్గాలకు, అణగారిన పేద ప్రజల అభ్యున్నతి కొరకు, రాజ్యాంగాన్ని రూపొందించి, సమసమాజంలో సమాన హక్కులు కల్పించిన గొప్ప మానవతావాది బాబా సాహెబ్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని అన్నారు. కుల వ్యవస్థలో పెను మార్పులు తీసుకోని వచ్చి అట్టడుగు కుల వర్గాలకు అండగా నిలిచినా సంఘ సంస్కర్త బాబా సాహెబ్ బీఆర్ అంబేద్కర్ అని అన్నారు. ప్రజాస్వామ్యంలో అంటరానితనం, కుల నిర్మూలన, ఆర్థిక సంస్కరణలు, చదువు, ఉద్యోగాలలో సమాన రిజర్వేషన్లు కల్పన వంటి విషయాలలో ఎనలేని కృషి చేసి, భారతదేశ చరిత్రలో చిరస్మరణీయునిగా నిలిచిన గొప్ప వ్యక్తి బాబా సాహెబ్ బీఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్ తో పాటు నందు, గణపతి, యాదయ్య గౌడ్, ఆంజనేయులు, వెంకటేష్, విజయ్, రోజారెడ్డి, నరసింహ సాగర్, పి.రామకృష్ణ, దిలీప్, కచ్చావా దీపక్, కుమార్, సాయి, రోజా రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఘన నివాళులర్పించిన..భేరి రామచందర్ యాదవ్



శేరిలింగంపల్లి, ఏప్రిల్ 15 (తరణం ప్రతినిఫి):శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని గచ్చిబౌలి డివిజన్ బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్, 1891 ఏప్రిల్ 14 డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బేరి రామచందర్ యాదవ్ మాట్లాడుతూ..రాజ్యాంగ పరిషత్తు సభ్యుడిగా అంబేద్కర్ విశేష శ్రమ వహించి రాజ్యాంగం రచించటం ఆయన జీవితంలో ప్రముఖమైన ఘట్టం డాక్టర్ భీమ్ రావ్ రాంజీ అంబేద్కర్ ప్రముఖ భారతీయ న్యాయవాది, ఆర్థిక శాస్త్రవేత్త, రాజకీయ నేత, సంఘ సంస్కర్త. ఇతను అంటరానితనం, కుల నిర్మూలన కోసం ఎంతో కృషి చేశాడు అని అన్నారు. అతను స్వతంత్ర భారతదేశపు మొట్టమొదటి కేంద్ర న్యాయశాఖ మంత్రి, రాజ్యాంగ శిల్పి అన్నారు.1990లో భారత ప్రభుత్వం అత్యున్నత పౌర పురస్కారం భారత రత్నను ఇతనికి మరణాంతరం ప్రకటించింది అని అన్నారు. భారతదేశ చరిత్రలో చిరస్మరణీయంగా నిలిచిన నాయకుడు అని అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్మారకార్థం తెలంగాణ ప్రభుత్వం నూతనంగా నిర్మించిన సచివాలయ భవనానికి 2022 సెప్టెంబరు 15న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయం అని పేరు పెట్టబడింది అని అన్నారు. తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాదులోని ట్యాంక్ బండ్ సమీపంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా డా.బి.ఆర్. అంబేద్కర్ స్మృతివనంలో నిర్మించిన 125 అడుగుల ఎత్తైన అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని 2023 ఏప్రిల్ 14న ఆంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా ఆవిష్కరించారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# అగ్నిమాపక వారోత్సవాల కరపత్రికను ఆవిష్కరించినసైబరాబాద్ కమీషనర్.

## .అవినాష్ మహంతి



శేరిలింగంపల్లి, ఏప్రిల్ 15 (తరణం ప్రతినిధి):సైబరాబాద్ పరిధిలో అగ్ని ప్రమాదాలు జరగకుండా ప్రతిఒక్కరూ తగు జాగ్రత్తలు పాటించాలని సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి అన్నారు. జాతీయ అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా (ఏప్రిల్ 14 నిండి 20), తెలంగాణ రాష్ట్ర విపత్తు స్పందన, అగ్నిమాపక సేవల శాఖ ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా అగ్నిమాపక సేవల శాఖ అధికారులు సోమవారం సైబరాబాద్ సీపీ ఆఫీసులో అగ్నిమాపక వారోత్సవాల కరపత్రాలను, గోడప్రతులను సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి ఆవిష్కరించారు.

ఈ సందార్భంగా సీపీ మాట్లాడుతూ..ఎన్సూర్ ఫైర్ సేఫ్టీ కంట్రీ బ్యూటీ టు వార్డ్స్ నేషన్ బిల్డింగ్, అగ్ని భద్రతను నిర్ధారించండి, దేశాభివృద్ధికి సహకరించండి" అనే థీమ్ తో ఈ ఏడాది అగ్నిమాపక వారోత్సవాలు జరుపుతున్నారన్నారు. ప్రమాదాలు జరగకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. అగ్ని ప్రమాదాలు జరిగిన వెంటనే అగ్ని మాపక శాఖ 101 నంబర్ కు సమాచారం ఇవ్వాలన్నారు.అనంతరం రంగారెడ్డి డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ ఎస్ శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ..ఎక్కువగా వేసవిలో కిచెన్, గోడౌన్ లలో ఫైర్ సంభవించే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి కాబట్టి తప్పనిసరిగా ఫైర్ పట్ల అందరికీ అవగాహన కలిగి ఉండాలన్నారు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్, వంట గ్యాస్, ఎక్కువ వేడికి గురయ్యే వస్తువుల కారణంగా అగ్నిప్రమాదాలు జరుగుతాయన్నారు. హాస్పిటల్, స్కూల్స్, ఆఫీస్లలో, మాల్స్, గోదాములు, కర్మాగారాలు తదితర చోట్లలో అగ్నిమాపక అవగాహన కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ ఎస్ శ్రీధర్ రెడ్డి, మాదాపూర్ అసిస్టెంట్ డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ కె విజయ్ కుమార్, మాదాపూర్ స్టేషన్ ఫైర్ ఆఫీసర్ టి జగన్మోహన్, మాదాపూర్ స్టేషన్ ఫైర్ ఆఫీసర్ ఎంఏ ఫజల్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దాం..కాలనీ అధ్యక్షుడు శివకుమార్



శేరిలింగంపల్లి, ఏప్రిల్ 15 (తరణం ప్రతినిధి):శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని కొండాపూర్ డివిజన్ లో గల శ్రీరామ్ నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు శివకుమార్ మాట్లాడుతూ..భారత దేశంలో ప్రతి ఒక్క పౌరులకు స్వేచ్ఛగా బతికే రాజ్యాంగాన్ని నిర్మించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నీ ఆదర్శంగా తీసుకోవాలని, మహనీయులను మరువద్దని విశ్వవిజేత, అస్పృశ్యత నిర్మూలనను మహోద్యమంగా మలచిన యోధుడు, అంటరానితనాన్ని ప్రాలదొలిన తొలి సహసి భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు విజయ్ కుమార్ రెడ్డి, ఎయిర్టెల్ వెంకటేష్, కార్యదర్శి వెంకటరమణ, మాజీ అధ్యక్షులు వెంకటరెడ్డి, ఆర్గనైజర్ సెక్రెటరీ తిరుపతి యాదవ్, జనరల్ సెక్రెటరీ డాక్టర్ మల్లేష్, రఫీ, జాయింట్ సెక్రెటరీ నరసింహారెడ్డి, ఎగ్జిక్యూటివ్ మెంబర్ వసంతరావు, ప్రసాద్, వెంకటరెడ్డి, రెహమాన్, ప్రసాద్ రావు, సుధాకర్ రెడ్డి, పార్థుడు, బోర పుల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# తప్పిపోయిన బాలుడిని తల్లిదండ్రుల చెంతకు చేర్చిన సైబరాబాద్ పోలీసులు

## గంట వ్యవధిలో ఛేదించిన పోలీసులు

శేరిలింగంపల్లి, ఏప్రిల్ 15 (తరణం ప్రతినిధి):సైబరాబాద్ పరిధిలో ఆడుకుంటూ ఇంటి వద్ద నుంచి తప్పిపోయిన బాలుడిని గంట వ్యవధిలో తిరిగి తల్లిదండ్రులకు అప్పగించిన సంఘటన మాదాపూర్ పోలీస్ స్టేషన్ లిమిట్స్ లో జరిగింది. వివరాలు ఇలా ఉన్నాయి. ఏప్రిల్ 13, 2024 మధ్యాహ్నం 1 గంటల సమయంలో మూడు సంత్సరాల ఆరు నెల వయస్సు ఉన్న ఒక బాబు, పేరు జె.హరీశ్వ తండ్రి మహేష్, కొండాపూర్ ఇంటి నుండి తప్పిపోయాడు. సదరు బాబు కొండా పూర్ లో ఉన్న వైట్ ఫీల్డ్ రోడ్డులో అయోమయంగా తిరుగుతుండగా, అదే సమయంలో అటుగా వెళుతున్న బాటసారి రాజశేఖర్ బాలుడిని గమనించి వివరాలు అడగగా తాను తప్పిపోయానని వివరాలు సరిగ్గా చెప్పలేకపోయాడు. రోదిస్తున్న ఆ బాలుడిని మాదాపూర్ డిసిపి ఆఫీసుకు తీసుకు వెళ్లి అప్పగించారు.మాదాపూర్



డిసిపి డాక్టర్ జి వినీత్ సూచనల మేరకు మాదాపూర్ ఇన్ స్పెక్టర్ జి. మల్లేష్, సిబ్బంది తప్పిపోయిన బాలుడి తల్లితండ్రుల వివరాలు సేకరించి, గంట వ్యవధిలో బాలుడిని వారికి తల్లిదండ్రులకు అప్పగించటము జరిగినది. ఈ సందర్భంగా వెంటనే స్పందించి బాలుడిని, పోలీసుల దగ్గరకు చేర్చిన రాజశేఖర్ ని మాదాపూర్ డిసిపి అభినదించారు.

# కువైట్ లో డా.బి.ఆర్.అంబేద్కర్ కు ఘన నివాళి

కడప , ఏప్రిల్ 15 (తరణం విలేకరి)కువైట్ దేశంలో యునైటెడ్ మాస్ మీడియా టీం వారి ఆధ్వర్యంలో వైభవంగా డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 133 వ జయంతి వేడుకలు జరిగాయి.అంబేద్కర్ వేషధారణ వేసిన వ్యక్తి అందరిని విశేషంగా ఆకట్టుకున్నాడు. స్మరించుకుందాం రండి అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వైసిపి ఎన్.ఆర్.ఐ కో కన్వీనర్ మహేశ్వర్ రెడ్డి, టిడిపి ఎన్.ఆర్.ఐ కో కన్వీనర్ వెంకట్ కోడూరి,ఇండియన్ ఎంబసీ కార్య నిర్వాహక సభ్యులు సోముశేఖర్, బిఆర్ఎస్ ఎన్నారై ప్రెసిడెంట్ అభిలాష లు హాజరయ్యారు.ప్రపంచ మేధావి, అందరివాడు అంబేద్కర్ అని వారు కొనియాడారు.ప్రజా సేవకులు జీలకర్ర మురళి రాయల్, వేణు డ్యాన్సర్, గంగై గోపాల్, తమిళ్ రోలెక్స్ సినిమా హీరో జేర్రీ, తమిళ్ పెరియార్ టీమ్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా క్రియేటివ్ మాస్ మీడియా మస్తాన్ మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి సహకరించిన రాజంపేట అస్లం షేక్, కే.ఎస్.పి ప్రకాష్, యార్లగడ్డ చిన్న, షేక్ జలాల్, అమ్ము ముబారక్, ఫిలిప్ తెన్నేటి, హైపర్ హైదర్, మహ్మద్ రఫీ, మస్తాన్ మామ, షేక్ మహబూబ్ బాషా, ఉస్మాన్ ఘనీ, హాజీ ఖలీల్, చరణ్ చెర్రీ, షేక్ దౌలత్, కళ్యాణి, షేక్ ఖాజా, శాలం విష్ణు, జమల్ వలి, రాము లకు అభినందనలు తెలిపారు.




కార్యక్రమాన్ని జయప్రదం చేసిన భారతీయులందరికీ ముఖ్యంగా తెలుగు ప్రజలందరికీ ధన్యవాదాలు తెలిపారు

# బస్టాండ్ పరిసర ప్రాంతాల్ని శుభ్రపరచాలి

## చైర్మన్ కోరిన ఆర్టీసీ మేనేజర్ ప్రతిమారెడ్డి



ఖానాపూర్ ఏప్రిల్ 15(తరణం బ్యూరో)ఖానాపూర్ పట్టణంలోని బస్టాండ్ పరిసర ప్రాంతంలో పారిశుద్ధ్య సమస్యలను పరిష్కరించాలని నిర్మల్ అర్ టి సి డిపో మేనేజర్ ప్రతిమ రెడ్డి ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్ రజుర సత్యం ను కోరారు సోమవారం డిపో మేనేజర్ ఖానాపూర్ బస్టాండ్ సందర్శించిన అనంతరం మున్సిపల్ కార్యాలయానికి వెళ్లి చైర్మన్ కలిసి వినిపించారు పూల మొక్కలతో పాటు డ్రైనేజీ వ్యవస్థను సరిచేయాలని తెలిపారు స్పందించిన చైర్మన్ బస్టాండ్ ప్రాంతాన్ని సమీక్షించి సిబ్బందిచే సమస్య తీరుస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కిషోర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

# అందరివాడు డాక్టర్ బిఆర్ అంబేద్కర

### మాలమహానాడు అధ్యక్షులు విజయ శేఖర్

కడప, ఏప్రిల్ 15(తరణంవిలేకరి)ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఏ వర్గానికి, కులానికి, మతానికి చెందినవారు కాదని ఆయన అందరివాడు అని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాల మహానాడు అధ్యక్షులు జాకట విజయ శేఖర్ అన్నారు.అంబేద్కర్ 133 వ జయంతి సందర్భంగా ఏపీ రాష్ట్ర మాల మహానాడు కడప నగర అధ్యక్షులు చెంచుల డేవిడ్ సత్యారాజ్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఆవరణము నందు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు.జై భీమ్ అంటూ నినదించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ కల్పించిన విద్యా హక్కు, ఓటు హక్కు గురించి వివరించారు. ఎస్సీ,ఎస్టీ,బీసీ మైనారిటీల పిల్లలను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దాలని సూచించారు. అంబేద్కర్ కల్పించిన ఓటు హక్కును వినియోగించుకొని సమర్థవంతమైన నాయకులను ఎన్నుకోవాలని తెలిపారు.ఓటు హక్కు అనే వజ్రాయుదాన్ని వినియోగించుకుని రాజులవుతారో,అమ్ముకొని బానిసలు అవుతారు మీరే నిర్ణయించుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ అధ్యక్షుడు ఇల్లూరి సురేష్, జిల్లా కార్యదర్శి పాలెం సంజీవయ్య,నగర అధ్యక్షులు చెంచుల డేవిడ్ సత్యారాజ్, బీసీ




నాయకులు భాస్కర్, మహిళా నగర అధ్యక్షురాలు శిరీష, ఆర్లగడ్డ సురేష్, జాకట దినేష్, దీపక్,చంద్రయుడు ,రాజు,ధీర,మాల మహానాడు కార్యకర్తలు పాల్గొన్నారు

# డాక్టర్ వి.ఎస్.కృష్ణ డిగ్రీ కాలేజ్ లో

## డా.భీమ్రావు అంబేద్కర్ జయంతి వేడుకలు



(విశాఖపట్నం,ఏప్రియల్ 15, తరణం ప్రతినిధి)స్థానిక డాక్టర్ వి.ఎస్.కృష్ణ గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ లో ఆదివారం మద్దిలపాలెంలో భారత్ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ భీమ్రావు అంబేద్కర్ గారి జయంతి ఘనంగా నిర్వహించబడింది.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఐ విజయబాబు చిత్రపటానికి పూలమాలు వేసి అలంకరించారు. మహామేధావి, సంఘసంస్కర్త,న్యాయశాస్త్రవేత్తగా విఖ్యాతుడైన మహనీయుని జీవితాన్ని ప్రతి విద్యార్థి ఆదర్శవంతంగా తెలుసుకోవాలని ప్రిన్సిపల్ తెలియజేశారు.జీవితాంతం సమానత్వం కోసం పోరాడిన అంబేద్కర్ సమానత్వానికి, విజ్ఞానానికి ప్రతీకగా ప్రతి ఒక్కరూ భావిస్తారు.డాక్టర్ బాబాసాహెబ్ భీమ్రావ్ అంబేద్కర్ జయంతిని ఘనంగా జరుపుకోవడం భారతీయులందరికీ గర్వకారణం అన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పి జయ మరియు శామ్యూల్ దేవిడ్,గోపాల్ నాయుడు, భగవాన్, రాజ్ కుమార్,విజయ ప్రతాప్, శ్రీనివాస్, ధనలక్ష్మి, బి లక్ష్మి తదితరులు వేదికని అలంకరించి, ఆయన కార్యసిద్ధి మరియు జ్ఞాపకాలను అభినందిస్తూ ప్రసంగించారు. తదుపరి సిబ్బంది మరియు విద్యార్థులు చురుగ్గా పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# మద్యపాన నిషేధమంటూ మోసం చేసిన జగన్ రెడ్డికి ఓట్లు అడిగే నైతిక హక్కు లేదు:

### కొణతాల వెంకటరావు

(అనకాపల్లి.ఏప్రియల్15, తరణం ప్రతినిధి)జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చినాక మద్యపాన నిషేధం చేస్తానని చెప్పి రాష్ట్రాన్ని మద్యాంధ్రప్రదేశ్ గా మార్చారని, మద్యం మీద అప్పు18 వేల కోట్లు తీసుకొచ్చిన ఘనత జగన్ రెడ్డికే దక్కినదని రాష్ట్రంలో శాంతిభద్రతలు లేని కారణంగా కమీషన్లకు భయపడి పారిశ్రామికవేత్తలు పారిపోతున్నారని,మద్యపాన నిషేధం చేసిన తర్వాతే ఓట్లు అడుగుతానన్నా పెద్దమనిషి ఈ ఎన్నికల్లో ఏ ముఖం పెట్టుకొని ప్రజల వద్దకు వస్తున్నారని తెలుగుదేశం పార్టీ అనకాపల్లి పార్లమెంట్ మీడియా కోఆర్డినేటర్ కొణతాల వెంకటరావు జగన్ రెడ్డిని ప్రశ్నించారు,నాణ్యతలేని మద్యం సేవించి ప్రజలు ఆసుపత్రి పాలవుతున్నారని జగన్ రెడ్డి ఐదు సంవత్సరాల పాలనలో నాణ్యతలేని మద్యం సేవించడం వల్ల వందలాది మంది చనిపోయారని వెంకటరావు ఆవేదన వ్యక్తపరిచారు.సంక్షేమం పేరుతో రాష్ట్రాన్ని సంక్షోభంలో పడేసారని ఇప్పటికీ జగన్ రెడ్డి చేసిన అప్పులకి రాష్ట్ర ప్రభుత్వం 70 నుండి 80 వేల కోట్లు వడ్డీ కడుతున్నారని జగన్ రెడ్డి చేసే సిద్ధం ఆఖరి బస్సు యాత్ర ఇంటికి పంపే ఏర్పాట్లు సిద్ధం చేశారని, సిద్ధం సభలకు జనాలు రాక ఐ ప్యాక్ టీము సకల శాఖ మంత్రి సజ్జల భార్గవరెడ్డి కుట్రలు చేసి ఎన్నికల్లో లబ్ధి చేకూరడానికి కోడి కత్తి వివేకానంద రెడ్డి హత్య లాగా ఏ అస్త్రము దొరక్క గులకరాయి డ్రామాలకు ఇంటలిజెన్స్, డిజిపి,విజయవాడ కమిషనర్ సజ్జల రామకృష్ణారెడ్డి ప్లాన్ తో గులకరాయి ప్లాన్ కి శ్రీకారం చుట్టినప్పటికీ ప్రజలు నమ్మే స్థితిలో లేరని ప్రభుత్వానికి జరిగిన సంఘటన పై చిత్తశుద్ధి ఉంటే సిబిఐ విచారణకు ఆదేశించాలని వెంకటరావు డిమాండ్ చేశారు.వివేకానంద రెడ్డిని హత్య చేసిన నిందితులతో జగన్ రెడ్డి కలిసి తిరగడంతో సొంత చెల్లెలు షర్మిల సునీత ఊరువాడ తిరిగి మోసగాడు జగన్ రెడ్డికి ఓట్లు వేయొద్దని ప్రచారం చేస్తున్నారంటే నిజాన్ని నిర్భయంగా ప్రజలకు వివరిస్తున్నారని కడప జిల్లాలో ఇప్పటికే ప్రజలందరికీ వివేకానంద రెడ్డిని ఎవరు హత్య చేయించారు అందరికీ తెలిసిపోయిందని చట్టం ముందు తేలకపోయినా ప్రజల




హృదయాల్లో జగన్ రెడ్డి హత్య రాజకీయాలను గుర్తించారని వెంకటరావు ఎద్దేవా చేశారు. ఇటువంటి నరహంతకులు ప్రతిపాదించిన అభ్యర్థులను ఎన్నికల్లో పోటీ చేస్తున్న వ్యక్తులను చిత్తుగా ఓడించాలని రాష్ట్ర అభివృద్ధి జరగాలంటే నిరుద్యోగ నిర్మూలన కావాలంటే కూటమి అభ్యర్థులను గెలిపించుకోవడమే ఏకైక మార్గమని వెంకటరావు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. విలేకరుల సమావేశంలో టి ఎన్ టి యు సి పార్లమెంటు ఉపాధ్యక్షులు దొడ్డి జగదీష్ కార్యదర్శి డివివి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# 124,వ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించిన బ్రాండిక్స్ ఇండియా అపెరల్ సిటీ

### 350 మందికిపైగా కంటి పరీక్షలు




(అనకాపల్లి.ఏప్రియల్ 15, తరణం ప్రతినిధి) అచ్యుతాపురం బ్రాండిక్స్ ఇండియా అపెరల్ సిటీ (బీఐఏసీ)తన ముఖ్యమైన సామాజిక ఆరోగ్య సంరక్షణ కార్యక్రమం ద్వారానేడిక్కడ నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి 400మంది హాజరు కాగా 375మందికి కంటిచూపు పరీక్షలు నిర్వహించడం జరిగింది,ఉచిత కంటి వైద్య శిబిరంలో 265కి ఉచిత అద్దాలను అందించి మిగతా 80మందికి మందులు ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా 20మంది కి కేటరాక్ట్ సర్జరీ చేయించుకోవాల్సిందిగా వైద్యులు సూచించారు.ఈ కార్యక్రమంలో వచ్చినవారికి మజ్జిక, పలహారాలు,భోజనం సదుపాయం కల్పించడం జరిగింది,ఈ సందర్భంగా బ్రాండిక్స్ ఇండియా అపెరల్ సిటీ %-% ఇండియా పార్ట్ నర్ దొరస్వామి ఈ కార్యక్రమం గురించి మాట్లా దుతూ,"బ్రాండిక్స్ ఇండియా ముఖ్యమైన సామాజిక ఆరోగ్య సంరక్షణ కార్యక్రమం"బ్రాండ్ క్స్ ఉచిత కంటి వైద్య శిబిరాల ద్వారా స్థానిక ప్రజల ఆరోగ్య సంరక్షణకు అండగా నిలవాలన్నదే ఈ కార్యక్రమం లక్ష్యం.

# రాజ్యాంగ పరిరక్షణకు నడుం కట్టాలి.

### -యుటిఎఫ్ పిలుపు.

కడప ఏప్రిల్ 15(తరణంవిలేకరి)రాజ్యాంగ పరిరక్షణకు లౌకిక, ప్రజాస్వామ్యవాదులు నడుం కట్టాలని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మి రాజా, ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ ఆఫీసర్స్ అసోసియేషన్ జిల్లా జనరల్ సెక్రెటరీ జగదీశ్వర్ రెడ్డి పిలుపునిచ్చారు.డాక్టర్.బి.ఆర్.అంబేద్కర్ 134 వ జయంతిని పురస్కరించుకొని యుటిఎఫ్ కడప జిల్లా శాఖ ఆధ్వర్యంలో కడప నగరంలోని యుటిఎఫ్ భవన్లో రాజ్యాంగ పరిరక్షణ-సామాజిక బాధ్యత అనే అంశంపై సదస్సు నిర్వహించారు. ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా బి.లక్ష్మీ రాజా, జగదీశ్వర్ రెడ్డిలు మాట్లాడుతూ బి.ఆర్.అంబేద్కర్ నాయకత్వాన రచించబడ్డ భారత రాజ్యాంగం పెను ప్రమాదంలో పడిందన్నారు. రాజ్యాంగం చాటుతున్న లౌకికతత్వం, సామాజిక న్యాయం, సమాఖ్య వ్యవస్థ, ఆర్థిక స్వావలంబనలను పాలకవర్గాలు నిర్వీర్యం చేయ చూస్తున్నాయన్నారు. "సాంఘిక ప్రజాస్వామ్యం భూమికగా ఏర్పడకపోతే రాజకీయ ప్రజాస్వామ్యం ఎక్కువకాలం మనజాలదని వారు పేర్కొన్నారు. దేశంలోని లౌకిక శక్తులు, ప్రజాతంత్ర వాదులు, ప్రగతిశీల వాదులు రాజ్యాంగ పరిరక్షణకు కృషి చేయాలన్నారు.యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మాదన విజయకుమార్, పాలెం మహేష్ బాబు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధనకు నేటి యువత కంకణబద్ధులు కావాలని, దేశ సమగ్రతకు సమసమాజ స్థాపనకు ఆర్థిక స్వావలంబన కొరకు అంబేద్కర్ చూపిన రాజ్యాంగ మార్గం ప్రతి ఒక్కరికి ఆదర్శనీయమని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా సహాధ్యక్షులు వై రవికుమార్ డి సుజాతరాణి ట్రెజరర్ నరసింహారావు జిల్లా




కార్యదర్శులు పర్వీన్,ఏజాస్ అహ్మద్ ఆడిట్ కమిటీ కన్వీనర్ ప్రభాకర్ రాష్ట్ర కౌన్సిలర్ రూతు ఆరోగ్య మేరీ నాయకులు నాగరాజు గోపీనాథ్ శివ శంకర్ శివ వరప్రసాద్ వెంకటరమణ శివ శంకర్ రెడ్డి,బాబు, సుబ్బారెడ్డి జి వెంకటసుబ్బయ్య వై సురేష్ కుమార్ వెంకటరమణ,సిఐటియు జిల్లా అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి జన విజ్ఞాన వేదిక నాయకులు వెంకటేశ్వర్లు శివరాం సాహితీ స్రవంతి నాయకులు కుమారస్వామి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం పై హత్యాయత్నానికి పాల్పడడం దారుణం

### వైసీపీ రాష్ట్ర మహిళా కార్యదర్శి ఏకుల రాజేశ్వరి రెడ్డి



సిద్ధవటం ఏప్రిల్ 15(తరణం విలేఖరి) సీఎం పై హత్యాయత్నానికి పాల్పడడం దారుణమని వైసీపీ రాష్ట్ర మహిళా కార్యదర్శి ఏకుల రాజేశ్వరి రెడ్డి అన్నారు. సిద్ధవటం మండలంలోని నిర్వహించిన వైసీపీ ఇంటింటి ప్రచార కార్యక్రమం రాష్ట్ర మహిళా కార్యదర్శి ఏకుల రాజేశ్వరి రెడ్డి మహిళలతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైసీపీ కి ప్రజల్లో వస్తున్న ఆదరణను ఓర్వలేక ప్రతిపక్ష నాయకులు అల్లరి మూకలచే క్యాట్ బెల్ చేత సీఎం జగన్మోహన్ రెడ్డి పై దాడి చేయించి హత్యాయత్నానికి పాల్పడ్డారని ఆరోపించారు. సీఎం జగన్మోహన్ రెడ్డి కి ఏదైనా జరిగితే చంద్రబాబు నాయుడు నైతిక బాధ్యత వహించాలని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల మహిళా నాయకురాలు విజయలక్ష్మి, మహిళలు పాల్గొన్నారు.

# భావితరాలకు ఆదర్శప్రాయుడు డా.బిఆర్.అంబేద్కర్

## జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్

అన్నమయ్య ఏప్రిల్ 15( తరణం బ్యూరో) భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డా.బిఆర్.అంబేద్కర్ భావితరాలకు ఆదర్శప్రాయుడని జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ పేర్కొన్నారు. ఆదివారం భారతరత్న డా.బిఆర్.అంబేద్కర్ 133 వ జయంతి సందర్భంగా కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బిఆర్.అంబేద్కర్ లాంటి గొప్ప వ్యక్తి భారత గడ్డపై ఉండడం ఎంతో గర్వకారణమన్నారు. బిఆర్.అంబేద్కర్ ఇచ్చిన గొప్ప ఎనలేని సంపద అయిన రాజ్యాంగం వల్లనే మనమంతా ప్రజాస్వామ్యంలో బలంగా నిలబడగలిగామన్నారు.ప్రాథమిక హక్కులు, అన్ని అంశాల్లో మార్పులు చేసుకోవాల్సిన అవసరం లేని విధంగా ఎంతో ముందు చూపుతో రాజ్యాంగాన్ని రూపొందించి మనకు అందించడం జరిగిందన్నారు. సమాజంలో సమానత్వం రావాలని ఆయన ఆశించారని, అందుకు అనుగుణంగానే మనందరం అడుగులు వేయాలన్నారు. విభేదాలు లేని సమాజాన్ని రూపొందించేలా ప్రయత్నం చేయడం బావి పౌరుడిగా ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు.



అంబేద్కర్ ను ఆదర్శంగా తీసుకొని ఆయన బాటలో ప్రతి ఒక్కరు ముందుకు నడవాలన్నారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్, ఆర్డీవో రంగస్వామి, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆదరించండి,అభివృద్ధి చేస్తా

## రాజంపేట టిడిపి అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యం

సిద్ధవటం, ఏప్రిల్,15(పత్తి శ్రీనివాసులు తరణం విలేఖరి) తనకు ఓటు వేసి ఆదరిస్తే నియోజకవర్గంను అభివృద్ధి చేస్తానని రాజంపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యం తెలిపారు సోమవారం సిద్ధవటం మండలంలో ఆయన ఎన్నికల ప్రచారంను ప్రారంభించారు జెయంజె కాలేజీ ఎదురుగా ఉన్న శ్రీ పెనుశిల లక్ష్మి నరసింహ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి టీడీపీ,జనసేన,బీజేపీ నాయకులు, కార్యకర్తలు అభిమానులతో కలిసి ప్రచారం మొదలుపెట్టారు ఆయనకు నాయకులు ఘన స్వాగతం పలికి పూల మాల వేసి శాలువతో సత్కరించారు అనంతరం ఆలయం దగ్గర ఉన్న ఓటర్లకు కరపత్రాలు పంచి ప్రచారం నిర్వహించారు తొలి రోజు కనుమలోపల్లి,వెలుగుపల్లి, జంగాలపల్లి, కమ్మపాలెం గ్రామాల్లో పర్యటించి ఎన్నికల ప్రచారం నిర్వహించారు ఆయనకు మహిళలు మంగళహారతి పట్టి స్వాగతం పలికారు కార్యక్రమంలో టిటిడి నేత మహేష్ నాయుడు మండల అధ్యక్షుడు మోహన్ రెడ్డి,సింగిల్ విండో చైర్మన్ జ్యోతి జగదీశ్వర్ రెడ్డి, టిడిపి నాయకులు అతికారి వెంకటయ్య, అతికారి దినేష్, భవనాశి ఓబులయ్య,పిచ్చిరెడ్డి, శేఖర్ రెడ్డి, రామిరెడ్డి నరసింహారెడ్డి,దశరథ రామానాయుడు,పోలి సుబ్బారెడ్డి నాగముని రెడ్డి,రాజేష్ నాయుడు,చలమయ్య యాదవ్, బొడ్డే లక్ష్మీనారాయణ



నాయుడు, బొడ్డే రమణ,అయ్యప్ప నాయుడు, శ్రీనివాసులు నాయుడు,సంజీవరెడ్డి తుర్రా ప్రతాప్ నాయుడు,నాగం నరసింహారెడ్డి, రాజశేఖర్ యాదవ్,పుత్తా బాబు,డాక్టర్ వీరభద్రుడు, చెంచయ్య నాయుడు,మామిడి సుబ్బారెడ్డి, శివశంకర్ రెడ్డి,పుత్తా యల్లయ్య, గంజి సుబ్బరాయుడు, నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# పిఓ, ఏపీఓలు, సెక్టోరల్ అధికారుల పాత్ర పోలింగ్ ప్రక్రియలో కీలకం

## -కేటాయించిన విధులపై పూర్తి అవగాహన ఉండాలి
## -శిక్షణా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి
## -కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిషోర్

రాయచోటి, ఏప్రిల్ 15( తరణం బ్యూరో)సాధారణ ఎన్నికల నేపథ్యంలో... పోలింగ్ ప్రక్రియలో పిఓ, ఏపీఓలు, సెక్టోరల్ అధికారుల పాత్ర ఎంతో కీలకమని, కేటాయించిన విధులపై పూర్తి అవగాహన ఉండాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిషోర్ పిఓలు, ఏపీఓలు, సెక్టార్ అధికారులను ఆదేశించారు. సోమవారం రాయచోటి డైట్ స్కూల్ నందు రాయచోటి శాసనసభ రిటర్నింగ్ అధికారి, ఆర్డీవో రంగస్వామి ఆధ్వర్యంలో రాయచోటి నియోజకవర్గం పిఓలు, ఏపీఓలు, సెక్టోరల్ అధికారులకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమాన్ని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిషోర్ ఆకస్మికంగా తనిఖీ చేసి పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ... ఎన్నికల కోసం నియమించిన పిఓలు, ఏపీఓలు, సెక్టార్ అధికారులు, రూట్ ఆఫీసర్లు శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని, వారికి కేటాయించిన విధులపై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. ఎన్నికల నిర్వహణలో శిక్షణా కార్యక్రమాలు అత్యంత ముఖ్యమని... ఎన్నికల్లో పిఓలు, ఏపీఓల పాత్ర ఎంతో కీలకమన్నారు. శిక్షణలో అందించే ప్రతి అంశంపై పూర్తి స్పష్టతతో తెలుసుకొని ఉండాలన్నారు. ఏవైనా సందేహాలు ఉంటే శిక్షణలో మాస్టర్ ట్రైనర్ లను అడిగి సందేహ నివృత్తి చేసుకోవాలని చెప్పారు. సజావుగా శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా



కేటాయించిన విధులను నిర్వర్తించాలని కలెక్టరు, జిల్లా ఎన్నికల అధికారి పేర్కొన్నారు. రాయచోటి శాసనసభ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి, ఆర్డీవో రంగస్వామి మాట్లాడుతూ... నియోజకవర్గానికి సంబంధించి కేటాయించబడిన పిఓ, ఏపిఓలు, సెక్టోరల్ అధికారులకు ఎన్నికల విధులపై రెండు రోజులు పాటు శిక్షణ అందించడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా నేడు మొదటి దశలో మొదటి బ్యాచ్ కు శిక్షణ ఇవ్వడం జరుగుతోందని, రేపు రెండవ బ్యాచ్ కు శిక్షణ ఇస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పిఓలు, ఏపీఓలు, సెక్టోరల్ అధికారులు, రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ ఫలితాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సత్కారం

రాజంపేట .ఏప్రిల్. 15 (తరణం ప్రతినిధి)రాజంపేట పట్టణం ఆర్ఎస్ రోడ్డు లోని గీతాంజలి జూనియర్ కళాశాల విద్యార్థులు 2023- 2024 సంవత్సరానికి సంబంధించి ఇంటర్ ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించి ముందంజలో నిలిచారు. ఇందులో భాగంగా సోమవారం స్థానిక గీతాంజలి కళాశాలలో కరస్పాండెంట్ సంభావు వెంకటరమణ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రత్యేకంగా అభినందన సభ నిర్వహించి వారికి పుష్పగుచ్ఛాలను, మెమెంటోలను అందజేసి మిఠాయిలు తినిపించి ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ ఎస్ వి రమణ మాట్లాడుతూ ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సర పరీక్షా ఫలితాల్లో ఎంపీసీ విభాగంలో డి.వైష్ణవి 470 మార్కులకు గాను 457 మార్కులు ,ఇ.ప్రియ హాసిని 445 మార్కులు , సి.వెంకట అఖిల్ 443, ఎం భాస్కర్ 426 మార్కులు సాధించి ప్రత్యేక ప్రతిభను కనబరిచారని తెలిపారు. అదేవిధంగా సిఇసి గ్రూప్ నందు ఏ. ధర్మతేజ 415 మార్కులు సాధించారని వివరించారు. ద్వితీయ సంవత్సరం పరీక్ష ఫలితాల్లో బైపీసీ గ్రూప్ నందు వేలూరు రాశి 938 మార్కులు సాధించి కళాశాల టాపర్ గా నిలిచిందన్నారు, అదేవిధంగా జీవి నీలిమ అనే విద్యార్థిని 933 మార్కులు సాధించి ద్వితీయ స్థానంలో కొత్తపల్లి అభిషేక్ 908 మార్కులు సాధించి పట్టణంలో ప్రథమ స్థానంలో నిలిచారని వివరించారు. ఎంపీసీ గ్రూపు నందు ఏ చక్రపాణి 902 మార్కులు సాధించి ముందు వరుసలో నిలిచారని తెలిపారు. గత కొన్ని సంవత్సరాలుగా రాజంపేట గీతాంజలి కళాశాల విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించి ప్రత్యేక ప్రతిభను కనబరుస్తున్నారని వివరించారు. ప్రతి సంవత్సరం ఇంటర్ ఫలితాల్లో మా కళాశాలల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఒక ప్రత్యేక అభినందన సభ ఏర్పాటు చేసి వారిని సత్కరించడం జరుగుతుందని తెలిపారు. అందులో



భాగంగానే ఈరోజు ఈ సభ నిర్వహించి ఈ సంవత్సరం ఇంటర్ ఫలితాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను సత్కరించి మెమెంటోలను అందజేశామని తెలిపారు. విద్యార్థులు ఇష్టపడి మంచి క్రమశిక్షణతో విద్యను అభ్యసిస్తే సాధించలేనిది ఏమీ ఉండదని కావున విద్యార్థులు ఇంటర్ లో మంచి మార్కులు వచ్చాయని గర్వపడకుండా డిగ్రీలో కూడా కష్టపడి చదివి మంచి మార్కులు సాధించి జన్మనిచ్చిన తల్లిదండ్రులకు చదువు చెప్పిన గురువులకు కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని తెలిపారు .ఈ కార్యక్రమంలో అధ్యాపకులు పలుకూరి రామాంజనేయులు, సూర్యనారాయణ, పసల విమల , నాగమునీంద్ర, రమేష్, లక్ష్మీనారాయణ, సి బ్బంది సునీల్ తదితరులు

# విలేకరి తండ్రి మృతదేహానికి నివాళులు అర్పించిన ఎంపీపీ

## రాజేంద్రనాథ్ రెడ్డి



అన్నమయ్య ఏప్రిల్ 15( తరణం బ్యూరో)అన్నమయ్య జిల్లా రాజంపేట నియోజకవర్గం లోని వీరబల్లి మండలం మట్లి గ్రామం పుల్లంరాజు గారి పల్లి కి చెందిన తరణం బ్యూరో చమర్తి వెంకట్రామరాజు తండ్రి వెంకట సుబ్బరాజు ఆదివారం మృతి చెందారు.విషయం తెలుసుకున్న వీరబల్లి ఎంపీపీగాలివీటి రాజేంద్రనాథ్ రెడ్డి వెంకట సుబ్బరాజు మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.విలేఖరి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియ జేశారు ఈ కార్యక్రమం లో అన్నమయ్యజిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు మోడెం నాగ భూషణం తదితరులు పాల్గొన్నారు.

# బీటెక్ విద్యార్థిని అనుమానాస్పద మృతి



రాజంపేట.ఏప్రిల్. 15 (తరణం ప్రతినిధి)రాజంపేట బోయినపల్లి లోని అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ మొదటి సంవత్సరం చదువుతున్న రేణుక (18) అనే విద్యార్థిని సోమవారం హాస్టల్లో ఉరి వేసుకొని అనుమానాస్పదంగా మృతి చెందిన ఘటన రాజంపేటలో కలకలం రేపింది. రేణుక మధ్యాహ్నం భోజనం తర్వాత తన గదిలోకి వెళ్లి తలుపు వేసుకొని ఉరి వేసుకుని మృతి చెందినట్లు ప్రాథమికంగా పోలీసులు నిర్ధారించారు. మృతురాలు సొంత ఊరు నంద్యాల, ఆమె తల్లి భాగ్యలక్ష్మి, తండ్రి ఆర్టీసీ డ్రైవర్ ప్రసాద్ రావు. రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి విద్యార్థిని తల్లిదండ్రులకు సమాచారం అందజేశారని, వారు రాగానే పూర్తి వివరాలు తెలిసే అవకాశం ఉందని రూరల్ సీఐ మంజునాథ రెడ్డి తెలియజేశారు.

# టిడిపి పార్లమెంట్ అధికార ప్రతినిధిగా అజయ్ భాస్కర్



రాజంపేట ఏప్రిల్ 15 (తరణం ప్రతినిధి) తెలుగుదేశం పార్టీ రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధిగా కూచవారి పల్లెకు అజయ్ భాస్కర్ ను నియమించినట్లు ఆదివారం అధికారకంగా ప్రకటించడం జరిగింది. సోమవారం నూతనంగా ఎంపిక అయినా తెలుగు దేశం పార్టీ రాజంపేట పార్లమెంటు అధికార ప్రతినిధి విజయ్ భాస్కర్ సోమవారం ఒక ప్రకటనలో రాజంపేట పార్లమెంటు అధికార ప్రతినిధిగా ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంటు అధికారి ప్రతినిధిగా నాకు వచ్చేందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

# అగ్ని ప్రమాదాలపై అవగాహన, కరపత్రాలు పంపిణీ.



కమలాపురం, ఏప్రిల్ 15(తరణం విలేఖరి) అగ్ని మాపకవారోత్సవ లలో రెండవ రోజుసోమవారం మరియు సిబ్బంది క మలా పురంలో రైల్వే స్టేషన్లో రైల్వే అధికారులకు అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు ఏ విధంగా నివారించాలో తెలియజేసి అక్కడ నుంచి కమలాపురం బస్టాండ్ వరకు అక్కడ నుంచి అడ్డరోడ్డు వరకు ప్రజలను అగ్ని ప్రమాదాల పట్ల ఏ విధంగా ఉండాలి అగ్ని ప్రమాదం జరిగినప్పుడు వెంటనే ఫైర్ స్టేషన్ ఫోన్ చేయాలని ఫోన్ నెంబర్లను మరియు టోల్ ఫ్రీ నెంబర్ 101 ఫోన్ చేసి తెలియజేయాలని సిబ్బంది వచ్చి అగ్ని ప్రమాదాన్ని అదుపులోకి తెస్తారని తెలియజేశారు. అగ్ని ప్రమాదం జరిగినప్పుడు మంటలను ఏ విధంగా అర్పుతారో ఫైర్ సిబ్బంది ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అగ్ని మాపక అధికారులు పి శివశంకర్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

OWNED, PRINTED AND PUBLISHED BY KANAGUDURU NAGINI, PRINTED AT MARUTHI WEB PRINTERS, DOOR NO. 31/41 DEVUNI KADAPA, PATHAKADAPA, PATHAKADAPA VIL - LAGE, CUDDAPAH MANDAL, Y.S.R / KADAPA DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT 31/41 BRAHMIN STREET, DEVUNI KADAPA, PATHA KADAPA, YSR/KADAPA-516002, DISTRICT KADAPA, ANDHRA PRADESH. EDITOR : N. ANJANEYA REDDY. RNI NO: APTEL/2016/69526, Cell : 7013748049 Email: tharanamkvsm@gmail.com.